ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 14, డిసెంబర్ 2025 16 పేజీలు



2 లో..

# నేడు రెండో విడత..
# పోలింగ్

## పల్లె పోరుకు సర్వం సిద్ధం

పాలేరులో హోరాహోరీ పోటీ తప్పదా?

హస్తం హవా కొనసాగుతుందా ?

ప్రతిపక్షాల పాచికలు ఫలించేనా ?

చాప కింద నీరుల ఓట్ల తీర్పు ఎలా ఉంటుంది

451 మంది సర్పంచ్, 3,352 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు

2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు

1379 పోలింగ్ బూతులు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాక పాలేరు నియోజకవర్గంలో ఓటర్ల నాడి ఎలా ఉండబోతుంది. ఎక్కువ స్థానాలు ఏ పార్టీకి లభిస్తాయి. ఎవరు గెలుస్తారు. రాష్ట్ర మంత్రివర్గంలో రెండో స్థానంలో మంత్రి పొంగులేటి ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరులో స్థానిక పల్లె పోరు ఫలితాలు ఎలా ఉంటాయో అనే అంశంపైనే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. నేడు జరగనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీ మద్దతు దారులు ఎన్ని స్థానాలు గెలుస్తారో అనే అంశంపై తీవ్రస్థాయిలో లెక్కలు వేసుకుంటున్నారు.

ఖమ్మం, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు జరిగినట్లుగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరగవు. ఓటర్ల నాడి స్థానిక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ ఫలాలు, లోకల్ లీడర్లపనితీరు, స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు అయ్యాయో బేరిజ్ వేసుకొని , పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరు సమర్థులో నిర్ధారించుకొని బ్యాలెట్ బాక్స్‌లో



2 లో..

# నేడు తేలనున్న అభ్యర్థుల..
# భవితవ్యం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత 7 మండలాల్లో ఆదివారం ఉదయం పోలింగ్ జరగనుంది అయితే అందరి దృష్టి ఎన్నికల ఫలితాలపై కేంద్రీకృతమైనట్లు తెలుస్తోంది ఏ పార్టీ గెలుస్తుంది ఏ పార్టీ ఓటమి చవిచూస్తుంది ప్రజలు తీర్పు ఎటువైపు ఉండనుంది అనే విషయాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి మొదటి జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతిపక్షాలు గట్టి పోటీ చేసినట్టు తెలుస్తోంది కొన్ని మెడలో అయితే ఐదు పది ఓట్ల తేడాతోనే అభ్యర్థులు గెలుపు ఓటములు నిర్ణయించబడ్డాయి

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ఎన్నికల్లో మిస్టర్ ఫలితాలు వస్తాయా లేక అధికార పార్టీకి మరల అవకాశం కల్పిస్తారా అనే అంశాలు వెల్లడి కానున్నాయి నోటుకు ఓటు పడనుందా పంచాయతీ ఎన్నికల్లో శనివారం అర్ధరాత్రి నుంచి బరిలో ఉండే అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఇచ్చి దా పార్టీకి ఓట్లు వేయాలని కోరినట్లు తెలుస్తోంది అయితే నోట్లు తీసుకున్న ఓటర్లు ఆ నోటి ఇచ్చిన వాళ్ళకి ఓటు వేస్తారా లేక తమకు నచ్చిన వారికి ఓటు వేసి గెలిపిస్తారా అనే విషయం మరికొద్ది క్షణాలు తెలియనుంది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు పోలింగ్ ఆ తర్వాత

అందరి దృష్టి స్థానికం పైనే

మిశ్రమ ఫలితాలు వస్తాయని అంచనా

మొదటి దఫా ఫలితాలే పునరావృతం అవుతాయా?

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు
# అన్ని ఏర్పాట్లు పూర్తి

పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




2 లో..

కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు మండలాల్లో 155 గ్రామపంచాయతీలకు సర్పంచ్, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామాల్లో సర్పంచ్ పదవులు, 386 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.



16లో...

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## నేడే రెండో విడత పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

తమ తీర్పును రిజర్వు చేయనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించటం తొలిసారి అయినప్పటికీ ప్రజల మనసును తెలుసుకొని వారికి కావాల్సిన పథకాలను, ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఎన్నికలలో స్వయంగా తాను చేసిన వాగ్దానాలను నెరవేర్చారా? లేదా ?అనే అంశాలను క్రోడీకరించి ఓటర్లు క్షేత్రస్థాయిలో ఒక నిర్ణయానికి రావడం దానిని ఓటు రూపంలో తెలియజేయటం నేటి సాయంత్రంతో తేలిపోనుంది. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు అభ్యర్థులు పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేశారు. పెద్ద ఎత్తున డబ్బులు పంపిణీ చేశారు. అనేక వాగ్దానాలను కుమ్మరించారు. కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా కంచుకోటగా ఉన్న పాలేరు నియోజకవర్గం దివంగత మాజీ మంత్రి రామిరెడ్డి వెంకట్ రెడ్డి, సంభాని చంద్రశేఖర్, పాలించిన పూర్వ వైభవాన్ని ప్రజలు నిలబెట్టుకుంటూ వస్తున్నారు. అత్యంత సమస్యాత్మకంగా ప్రభావితం కలిగిన పాలేరు నియోజకవర్గంలో ఫలితాలు ఎలా ఉన్నాయో అనే అంశంపై ప్రత్యేక హాట్‌స్పాట్‌గా మారింది. మంత్రి పొంగులేటి ప్రభావం మరింత బలపడుతుందా? లేక పైకి కనిపించని అంతర్గత అసంతృప్తులు ఓటర్ల తీర్పును వేరే దారికి నడిపిస్తాయా? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ సాగుతుంది.పాలేరు కోట అంటే రాజకీయంగా ఎప్పుడూ ఉత్కంఠ భరితమే. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆ ఉత్కంఠ మరింత రెట్టింపైంది. పోటీ తీవ్రంగా ఉంది. బలమైన అభ్యర్థులు రంగంలో ఉన్నారు. కొన్నిచోట్ల డబ్బు మద్యం ప్రభావితం కానుంది. ఎక్కువ శాతం తైలాలు పైనే ఆధారపడుతున్నారు. మంత్రి పొంగులేటికి ప్రజలు సముచిత స్థానం కల్పించి హక్కున చేర్చుకున్నారు. ఇప్పుడు ఫలితాలు ఎలా ఉంటాయో అన్నదానిపై మరింత ఉత్కంఠతకు దారితీస్తున్నాయి. అదే సమీకరణ ఇప్పుడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉపయోగప డుతుందా? అనే ప్రశ్న అందరిలోనూ ఉంది.పాలేరు ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు,రోడ్లు, నీటి వనరులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, పబ్లిక్ వెల్ఫేర్ కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించినప్పటికీ, స్థానికంగా గ్రూప్ రాజకీయాలు మాత్రం చాప కింద నీరులా పాకి పోయినట్లు ప్రచారం జరుగుతుంది. పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో ప్రజలు సంతృప్తికరంగా లేరు అనే అంశాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో స్థానిక నాయకుల మధ్య విభేదాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చివరి సమయంలో ఓటర్ల మూడ్‌ను ఏ దిశలోకి నెడతాయన్నది ఆసక్తిగా మారింది.పాలేరు నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ప్రతి గ్రామంలో రెండు ప్రధాన గ్రూపులు కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు ప్రత్యర్థి గ్రూపులు . చాలా గ్రామాల్లో అభ్యర్థుల సామాజిక మద్దతు, కుటుంబ స్థాయి ప్రభావం, ఆర్థిక బలం, గ్రామంలో దీర్ఘకాల సంబంధాలు ముఖ్యంగా పని చేయనున్నాయి. సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ద్వారం చేరి, ప్రతి సమస్యను పట్టుకుంటూ ప్రచారం చేశారు. పోటీ తీవ్ర స్థాయిలో ఉంది. బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపారు. ఖమ్మం జిల్లాలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా పాలేరు నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా ఉంటాయి. శక్తివంతమైన రాజకీయ ప్రభావం కలిగిన వామపక్ష భావజాలం చైతన్యం కలిగిన ఓటర్లు ఉండటంతో వారిని బుట్టలో వేసుకోవడం అంత సాధ్యమయ్యే పని కాదంటున్నారు విశ్లేషకులు. ఓటర్లు ఈసారి తమ మనసును బయట పెట్టకుండా నిశ్శబ్దంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**నిశ్శబ్దత వెనుక కీలక కారణాలు:**

నీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం,వరద పొట్లు, దీర్ఘకాలికంగా గ్రామాలలో స్థానిక సమస్యల పరిష్కారానికి నోచుకోలేకపోవడం , క్షేత్రస్థాయి నాయకులను పట్టించుకోకపోవడం వంటి తదితర అంశాలు ప్రధానంగా వెలుగులకు వస్తున్నాయి. పాలేరు లో కాంగ్రెస్ కు సాలిడ్ ఓటు బ్యాంకింగ్ బలంగా ఉంది. కానీ స్థానిక కార్యకర్తలలో కొన్ని గ్రామాల్లో అసంతృప్తి ఉన్నట్లు సమాచారం. ఆ అసంతృప్తిని ప్రత్యర్థి గ్రూపులు క్యాష్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. రెండో విడత పోలింగ్ హోరాహోరీ గా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యక్తిగత ఇమేజ్ ఏ మేరకు పని చేస్తాయో పాలేరు ప్రజలు నేడు నిర్ణయించనున్నారు. పాలేరు కోటలో ఎవరి జెండా ఎగురుతుందో? అధిక స్థానాలు ఎవరు గెలుస్తారు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతుంది. సహజంగా అధికార పార్టీకి ఎక్కువ స్థానాలు లభించే అవకాశాలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీ బలం యధాస్థానంగా ఉండి.ఓటు బ్యాంకింగ్ ఎక్కువ శాతం పుంజుకుంటే భవిష్యత్తులో లెక్కలు మరిన్ని మారే అవకాశాలు ఉంటాయి.నేటి పోలింగ్ కు సర్వం సిద్ధం 6 మండలాల పరిధిలోని 160 గ్రామాలు, 1379 వార్డులలో నేడు రెండవ విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులలో ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి.కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించారు.ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదు. 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా నిలిచాయి. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి.

**బ్యాలెట్ బాక్సులు సిద్ధం :**

ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశారు.రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ . పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు .ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గొడవలకు వెళ్లకుండా ఓటర్లు స్నేహపూర్వకంగా కలిసి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికలు ఇవాళ వస్తాయి.. వెళ్తాయి. స్థానికంగా కలిసి మెలిసి ఉండాల్సిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు అన్నదమ్ముల మాదిరిగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎన్నికల సిబ్బందికి మెటీరియల్ అందజేత

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**

**138 సర్పంచ్ పదవులకు, 1006 వార్డులకు ఎన్నికలు**

కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికల ప్రక్రియలు భాగంగా రెండో విడత పోలింగ్ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరగనుంది ఇందుకోసం అధికారులు అని ఏర్పాట్లు పూర్తి చేశారు ఈ నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు సిబ్బంది తమకు ఇచ్చిన సామాగ్రినంత పరిశీలించుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శ కంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. జిల్లాలోని ఏడు మండలాల్లో



155 గ్రామపంచాయతీలకు సర్పంచ్, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామాల్లో సర్పంచ్ పదవులు, 386 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. దీంతో మిగిలిన 138 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులకు, 1006 వార్డులకు రేపు ఆదివారం ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభించనుండగా, అదే రోజున ఫలితాలు ప్రకటించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. ఇందుకోసం లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు సిద్ధం చేసారు.

రెండవ విడత ఎన్నికలు అన్నపురెడ్డిపల్లి, అస్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకపల్లి, పాల్వంచ మండలాల్లో పోలింగ్ జరగనుంది. ఈ విడతలో మొత్తం 1,392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,11,892 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# నేడే సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం...

(మొదటి పేజీ తరువాయి..)

కౌంటింగ్ తర్వాత ఫలితాలు వెల్లడిగా ఉండడంతో అభ్యర్థులతో పాటు రాజకీయ నాయకులు స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి దశ ఫలితాలే మరల పునరావృతమా? పంచాయతీ ఎన్నికల నిర్వహణ భాగంగా మొదటి దశ జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతిపక్షాలు గట్టి పోటీ అయితే ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకొంది ఇవే ఫలితాలు రెండో విడుదల జరిగే ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయి అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు తుంచిపల్లి పాల్వంచ మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుంది అయితే స్థానికంగా సిపిఐ నుంచి ఎమ్మెల్యే కూలిపోయిన సాంబశివరావు ఉండగా ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తారా లేక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారా అనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో మిగిలిన 138 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులకు, 1006 వార్డులకు రేపు ఆదివారం ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభించనుండగా, అదే రోజున ఫలితాలు ప్రకటించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఇందుకోసం లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రెండవ విడత ఎన్నికలు అన్నపురెడ్డిపల్లి, అస్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకపల్లి, పాల్వంచ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విడతలో మొత్తం 1,392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,11,892 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు, ఫారాలు తదితర అన్ని ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకుని విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారులకు ముందుగానే శిక్షణ అందించామని, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భద్రతా పరంగా జిల్లా పోలీస్ శాఖతో సమన్వయం చేసి సున్నితమైన, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చెక్ పోస్టులు, మొబైల్ ప్యాట్రోలింగ్ ద్వారా అక్రమ నగదు, మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కీలక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ద్వారా ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది అందరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్**

## రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు

**కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ,న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం రెండవ విడత గ్రామ పంచాయ తీల ఎన్నికల సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచ నలు చేస్తూ,నిబంధనల మేర కు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు,గందర గోళానికి తావులేకుండా సిబ్బం దికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీ లించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండా లని,పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నిక లసిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ..జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల ( కామేపల్లి,ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నా రు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైన దని,ఓటర్లు అందరూ నిర్ణీత



సమయానికి పోలింగ్ కేంద్రాల కు వచ్చి,ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని,మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీ రు,కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం.వి.మధుసూదన్, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి.శ్రీనివాసులు, తహసీల్దార్ సిహెచ్ సుధాకర్, యంపిడివో జి.రవీందర్,ఎస్ఐ పి.శ్రీకాంత్, ఎంఈఓ జి.వెంకట్, డాక్టర్ నెల్లూరి చందన, మండల పరిషత్ పర్యవేక్షకు లు తన్నీరు నరేందర్, మైలవరపు సాంబశివరావు, అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



**కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని ట్రాఫిక్ ఏసిపి బి. శ్రీనివాసులు కోరారు.కామేపల్లి మండలం లో ఆదివారం పం చాయితీ ఎన్నికలను పురస్క రించుకొని ఎన్నికల బందోబస్తు కు కేటాయించిన పోలీస్ సి బ్బంది విధివిధానాలపై అవగాహన కార్యక్రమం శనివారం కామేపల్లిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సి న ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించ డంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంత రం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు,ఇతర ప్రాంతా ల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు.పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పా ర్కింగ్ చేయకుండా చూసుకో వాలన్నారు.ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పిం చుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో సింగరేణి సీఐ ఎన్. సాగర్,కామేపల్లి ఎస్సై పి. శ్రీకాంత్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు పోలింగ్

**కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో పంచాయితీ ఎ న్నికల పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీ స్ బందోబస్తు నిర్వహించడం జరుగు తుందని కారేపల్లి సిఐ ఎన్.సాగర్,కామే పల్లి ఎస్సై పి.శ్రీకాంత్ శనివారం తెలిపా రు.మండల పరిధిలోని 18 పంచాయితీ ల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నా రు.పోలింగ్ ను పకడ్బందీగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను



పోలింగ్ కేంద్రా ల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు తెలిపారు.ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి బి.శ్రీని వాసులు,కారేపల్లి సిఐ ఎన్.సాగర్ సార ధ్యంలో 5 సిఐలు, 8 మంది ఎస్ఐలు ,160 మంది సిబ్బంది బందోబస్తు నిర్వ హించడం జరుగుతుందన్నారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అభ్యర్థులు, ఓటర్లు,రాజకీయ పక్షాల నాయకులు సహకరించాలని కోరారు.పోలీసు నిబం ధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడు చుకోవాలని కోరారు.శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవ డం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి ఓటరు స్వేచ్ఛగా,నిర్భయంగా అమూల్య మైన ఓటు హక్కును వినియోగించుకోవా లని కోరారు.

## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం



**పెనుబల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఈ నెల 17 వ తేదీన మూడవ విడతలో జరిగే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్ల లో నిమగ్నమయ్యారు. మండలంలో 30 పంచాయతీలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా 30 పంచాయితీలలో ఎన్నికలకు అవసరమైయే 341 పైగా బ్యాలట్ బాక్స్ లను మండల అభివృద్ధి కార్యాలయంలో దిగుమతి చేశారు.

# కామేపల్లి లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**30,425 మంది ఓటర్లు**

**18 పంచాయతీల్లో 168 పోలింగ్ బూతులు**

**18 సర్పంచ్ స్థానాలకు 48 మంది**

**151 వార్డులకు 358 మంది అభ్యర్థులు పోటీ**

**కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయడం జరిగిందని మండల ప్రత్యేక





అధికారి ఎం.వి. మధుసూదన్, ఎంపీడీవో జి.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై పి. శ్రీకాంత్ శనివారం తెలిపారు.ఆదివారం ఉద యం 7 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 6 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలు, 67 వార్డు స్థానాలకు ఏకగ్రీ వంగా ఎన్నిక లు జరిగినట్టు తెలిపారు. మిగిలిన 18 పంచాయ తీల్లో సర్పంచ్ స్థానా లకు, వార్డు స్థానాలకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. 18 సర్పంచ్ స్థానాలకు 48 మంది అభ్యర్థులు, 151 వార్డు



స్థానాలకు 358 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన ట్లు తెలిపారు.పోలింగ్ నిర్వహణకు 168 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలింగ్ నిర్వహణకు 402 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 30,425మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.వారిలో మహిళలు 14,924, పురుషులు 15,545 మంది ఉన్నారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేం దుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తన్నీరు నరేందర్, జి.వెంకట్, మైలవరపు సాంబశివరావు, విజయభాస్కర్,విజయ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవధిపై వ్యతిరేకత

**నడిగూడెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కొక్క పరీక్షకు మధ్య వ్యవధి మూడు నుంచి నాలుగు రోజులు ఇవ్వడంతో ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నెల రోజులపాటు జరిగే విధంగా షెడ్యూల్ ప్రకటించారు. నెల రోజులపాటు పరీక్షలు నిర్వహించడంపై పెదవి విరుస్తున్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు ఉపాధ్యాయ సంఘాలు యోచిస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం పరీక్షల టైం టేబుల్ పై ముఖ్యమంత్రిని కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే పరీక్షల టైం టేబుల్ మార్పులు చేశామని విద్యాశాఖ అధికారులు అంటున్నప్పటికీ పలు ఉపాధ్యాయ సంఘాలు మాత్రం వ్యతిరేకిస్తున్నాయి. సీబీఎస్ఈ కూడా ఇదే పద్ధతిలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పలు రాష్ట్రాల్లో కూడా ఎస్ఎస్సి బోర్డులు ఈ పద్ధతినే అనుసరిస్తున్నాయని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు నూతన మార్పులు చేసి పరీక్షల టైం టేబుల్ రూపొందించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఒక్కొక్క పరీక్షకు మధ్య నాలుగైదు రోజుల పాటు వ్యవధి ఇస్తే విద్యార్థులకు నష్టం జరుగుతుందని అంటున్నారు. ప్రభుత్వము ఈ విషయమై పునరాలోచన చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు.

# మా ఊరికి బడి కావాలి... మా పిల్లలకు చదువు రావాలి

### ప్రాథమిక విద్య కోసం కాలినడకన విద్యార్థుల అగచాట్లు
### మంగువాయిబాడువాలో ప్రాథమిక పాఠశాల
### నిర్మించాలంటూ గ్రామస్తుల మొర

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త** దుమ్ముగూడెం మండలం లోని గిరిజన గ్రామమైన మంగువాయిబాడవా గ్రామంలో చిన్నారులు ప్రాథమిక విద్య కోసం కాలినడకన రెండుకిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళుతూ పడరాని పాట్లు పడుతున్నారు మంగువాయి బాడువా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ప్రాథమికంగా విద్యను పూర్తి చేసిన చిన్నారులు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి విద్యను అభ్యసించుటకు గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేక సుమారు కిలోమీటర్ నుండి రెండు కిలోమీటర్ల మేర వరకు నడుచుకుంటూ వెళ్తూ అనేక అగచాట్లు పడుతున్నారు తమ పిల్లలు పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చేంతవరకు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు గ్రామంలో సుమారు 100 ఇల్లు ఉన్నాయి గ్రామంలో అంగన్వాడీ విద్యను పూర్తి చేసుకొని ప్రాథమిక విద్య కోసం ఆ గ్రామంలోని విద్యార్థులు సమీపంలోని శ్రీనగర్ కాలనీ అంజి పాక గ్రామాలలోఉన్న ప్రాథమిక పాఠశాలలకు వెళ్లాల్సి వస్తుంది ఆ పాఠశాలలకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మా గ్రామంలో కూడా పాఠశాల ఉంటే విద్యార్థులు క్రమంగా పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించే అవకాశాలు మెండుగా ఉంటాయని తల్లిదండ్రులు అంటున్నారు అంత దూరం నడవలేక విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా మానేస్తున్నారని తమ పిల్లలకు విద్య అందని ద్రాక్షలాగే మారిందని వాపోతున్నారు ఏజెన్సీలోని విద్యార్థుల విద్య



కోసం కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు ఇలాంటి గ్రామాలపై దృష్టి పెట్టి పాఠశాల నిర్మించాలని వారు కోరుతున్నారు గ్రామంలోని కల్లూరి వారి గుంపు నుండి కొందరు విద్యార్థులు శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఉన్న పాఠశాలకు తుర్రం వారి గుంపు నుండి అంజి పాక గ్రామానికి మరికొందరు చిన్నారులు ప్రాథమిక విద్య కోసం నడిచి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజు కూలి పనులు చేస్తే గడవని మాకు పిల్లలు అంత దూరం నడిచి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేంతవరకు భయాందోళనకు గురి అవుతున్నామని వ్యక్తం చేస్తున్నారు తమ పిల్లలు కూడా అందరి పిల్లల లాగే విద్యను అభ్యసించాలని ఎంతో ఆశతో ఉన్నా పాఠశాల లేక ఆశలు అడియాసలు అవుతున్నాయని తల్లిదండ్రులు అంటున్నారు గ్రామంలో సుమారు 25 నుండి 30 మంది విద్యార్థులు సమీప గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలకు వెళ్లి ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు ఏది ఏమైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తుల మొర ఆలకించి ఆ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మించాలని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు

## గ్రామ అభివృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోండి

### మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి

**బూర్గంపహాడ్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13 పంచాయతీలలో గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల పరిధిలోని పుష్కర వాహనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి 22 నెలల్లో చేసి స్థానిక ఎన్నికలకు వెళ్ళామని అన్నారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న పద్దెనిమిది పంచాయతీలలో ఐదు పంచాయతీలను ఏకగ్రీవము చేసుకున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఏకగ్రీవం కాలేదని గుర్తు చేశారు. మిగిలిన 13 పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండు పంచాయతీలు మినహా మిగిలిన అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలిచారని మిగిలిన రెండు పంచాయతీలైన మోతే కోయగూడెం మన మిత్రపక్షమైన టిడిపి బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలుపేమని పేర్కొన్నారు. కాగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు మనకు మనమే పోటీపడి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం లో వర్గాలుగా విడిపోయి పోటీ చేయడంతో అది టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడం మన అనైక్యతకు నిదర్శనం అని చేచేతుల అక్కడ మన పార్టీ ని మనమే నాశనం చేసామని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి వర్గాలకు అవకాశం లేకుండా అందరం ఐక్యతగా పనిచేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని ఆయన ద్వారా కూడా మన గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను తెప్పించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్,టిడిపి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ, నూతన సర్పంచులు కిషోర్ నాయక్, బాదం వెంకటేశ్వర రెడ్డి,మంద నాగరాజు, తాటివాని, కుంజా కొండమ్మ, బానోత్ నరసింహ, వర్స మంగమ్మ, బొర్ర సుభద్ర, బొల్లి నిరోషా, సురేందర్,పద్మ,శర్ప నాగమణి,తాటి లక్ష్మి, పలు పార్టీల చెందిన నాయకులు పలు గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన వార్డుసభ్యులు పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో మూటలు వస్తేనే......తాత మధు వస్తాడు.

### మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి, సర్పంచ్ అభ్యర్థితో పాటు 14 మంది వార్డు సభ్యులను గెలిపించిన పట్టణ ఓటర్ల కు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కృతజ్ఞత తెలిపారు. శనివారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పై అనేక ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు పై ఘాటుగా స్పందించారు. ఉప ఎన్నికలు, ఎన్నికలు వచ్చిన సందర్భంలోనే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు స్థానికంగా ప్రత్యక్షమై రాజకీయం చేస్తాడు. ఎందుకంటే ఎన్నికల సమయంలో మూటలు వస్తాయి .కాబట్టి వాటిని సరి చేసే క్రమంలో వస్తాడు తప్ప పార్టీ కోసం అభ్యర్థి కోసం ఎక్కడ కష్టపడ్డ దాఖలు లేవని మాజీ ఎమ్మెల్సీ బాలశని లక్ష్మీనారాయణ ఘాటుగా స్పందించారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఒకే తాటిపై నడవాలి

### మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

క్యాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజల కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను , నాయకులను గుర్తించి వారిని ప్రోత్సహించాలి. పార్టీ మారిన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి ఉన్నత స్థానం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

### భద్రాచలం పట్టణాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓట్లిసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీని ప్రతి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, దక్షిణ అయోధ్యగా పిలవబడి శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైన భద్రాచలం పట్టణ అభివృద్ధి బాధ్యత నాది అని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు.

### సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాలు తప్పవు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మఛ్చద్రాచలం పట్టణంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నైతికంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మానే రామకృష్ణ గెలిచినట్లుగా మేము భావిస్తున్నాం అని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సర్పంచ్ గ్రామపంచాయతీ ఈవో ,కుమ్మక్కైతే ప్రజా పోరాటాలు తప్పవని నచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏజే రమేష్, ఎంబి నర్సారెడ్డి, గడ్డం స్వామి, సునీల్ ,రాధ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

### పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు

**సారపాక, డిసెంబర్14, ప్రభాత వార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలి మడుగు శివారు నందు శనివారం ఓవాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం గుట్ట లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోరెం నాగేశ్వరరావు , మడకం లక్ష్మన్ లు కలసి ముసలిమాడుగు గ్రామ శివారు గండమళ్ళ రాజు మొక్క జొన్న చేను వద్ద గల వాగులో గాలలతో చేపలు పట్టుటకు ఉదయం వెళ్ళగా అక్కడ వాగులో ఒక్క పురుషుడి శవం వాగు నీటిలో తేలి ఉండగా చుచి వారు వెంటనే ముసలిమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి మూల వెంకటనాగిరెడ్డి వద్దకు వెళ్లి ముసలిమాడుగు శివారు వాగులో ఒక్క పురుషుడి శవం వాగు నీటిలో తేలి ఉన్నది ఈ శవం గత మూడు నుండి నాలుగు రోజుల క్రితం నీటిలో పడి చనిపోయి ఉండవచ్చును. ఈ శవము బాగా కుళ్ళి పోయి ఉంది గుర్తు పట్టుటకు వేలులేకుండా ఉన్నది అని చెప్పగా వెంటనే పంచాయతీ సెక్రెటరీ వెళ్లి చూసి ఈ గుర్తుతెలియని మగ మృతదేహం వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు ఉండి, తెలుపు, నలుపు రంగులు అడ్డం గీతలతో హాఫ్ హ్యాండ్ టీ షర్టు కు కాలర్ లేదు, గోధుమ రంగులో లోయర్ వేసుకున్నాని ఉన్నాడని తెలిపారు. మృతుడి మెడలో నలుపు పూసలు, లేత ఎరుపు మరి గోధుమ వర్ణంలో దారం కలిగిన ఉండి , శవం పూర్తిగా శరీరము ఉబ్బి ఉన్నది కుళ్ళిన స్థితిలో ఉండి చర్మం ఊడి పోతుందని ముక్కు, నోటి, చెవి నుండి ఎర్రని ద్రవం తో కూడిన నీరు బయటికి వస్తుంది అని తెలిపారు. మృతుడి ఎత్తు సుమారు 5ఖి.4ఖిఖి ఉండును అని పిర్యాదు ఇవ్వగా సబ్ ఇనస్పెక్టర్ నాగ బిక్షం కేసు నమోదు చేసి పరిశోదన చేయుచున్నారు.

## దుర్గమ్మ గుడికి పయనమైన భవాని దీక్షదారులు

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త** దుమ్ముగూడెం మండల పరిధిలోని



సున్నంబట్టి బైరాగులపాడు గ్రామానికి చెందిన భవాని మాల దీక్షపరులు శనివారం విజయవాడ దుర్గమ్మ గుడికి పయనమయ్యారు 21 రోజులపాటు భవాని మాల ధరించి భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో పూజలు నిర్వహించిన భవాని మాలదారులు ఇరుముళ్ళు కట్టుకొని దీక్ష విరమించేందుకు విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయానికి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా సున్నంబట్టి బైరాగులపాడు గ్రామాల ప్రజలు వారికి శుభం కలగాలని దుర్గమ్మ దర్శనం మంచిగా జరగాలని వీడ్కోలు పలికారు

## రామయ్య సేవలో ప్రముఖులు



**భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని శనివారం తెలం గాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కాజా శరత్, అండమాన్ శ్రీ ఫౌండరీ పుర స్వామి ఆశ్రమం శ్రీరంగం స్వామి దర్శించు కున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి కే. దామోదరావు దేవస్థానం మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా పూజ పీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర దేవస్థాన ప్రాసస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారు సన్నిధిలో వేద పండితులు వేద శీర్వచనం గావించారు.

# రెండో విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్**

**బ్యాలెట్ బాక్స్ లతో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది**





**చంద్రుగొండ ప్రభాతవార్త** ఆదివారం జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఏలాంటి పొర పాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ అన్నారు. రెండో విడత పోలింగ్ పురస్కరించుకొని చంద్రుగొండ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గ్రామపంచాయతీలకు రెండో విడత ఎన్నికలు జరగనున్న దృశ్య పోలింగ్ సిబ్బంది శనివారం సాయంకాలమే ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియ జేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సామాగ్రిని అందుకున్న సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీఓ బయ్యారావు అశోక్, తహసీల్దార్ బి సంధ్యా రాణి, కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రహిమాన్, సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై శివరామకృష్ణ, ఎంఈఓ సత్యనారాయణ, ఆర్వోలు, పిఓ లు, ఏపీవోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి...

**సింగరేణికి రావాల్సిన 43,600కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి**

**సింగరేణికి వేలంపాటలో అన్ని గనులు కేటాయించాలి...**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**



**కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో నుంచి రావలసిన రూ. 43,600 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, సింగరేణికి వేలంపాటలో అన్ని గనులు కేటాయించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు కోరారు. శనివారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి బీఎంఎస్ నాయకులు పి. మాధవ నాయక్ (ఏబికేఎంఎస్ కార్యదర్శి), టీఎస్ పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ)లు ప్రత్యేకంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గదిలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నైని-వీకే-7, పూనపల్లి దొర్లి తదితర గనులకు అనుమతులు మంజూరు చేసి బొగ్గు ఉత్పత్తికి సింగరేణి అభివృద్ధికి సహకరించినందుకు బీఎంఎస్ యూనియన్ తరఫున కేంద్ర మంత్రివర్యులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 43 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధి దృష్ట్యా, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా కొత్త గనుల కేటాయింపు, అలాగే విద్యుత్ ఉత్పత్తి రంగంలో, ముఖ్యంగా సోలార్ విద్యుత్ విస్తరణకు అవసరమైన అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రివర్యులు, సింగరేణి యాజమాన్యం కోల్ మినిస్ట్రీకి పంపిన ప్రతి ఫైలును అత్యంత సానుకూలంగా పరిశీలించి, దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తూ సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.




# ఎర్ర చెరువు మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**



మండల పరిధిలోని కాకర్ల చెరువు మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులకు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సాయం చేసి ఆదుకునేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సంఘం అధ్యక్షులు చీమలపాటి బిక్షం తెలిపారు. శనివారం కమిటీ సభ్యులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకర్ల ఎర్ర చెరువు సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉందని, చేపల చెరువు సొసైటీలో 75 మంది కమిటీ సభ్యులు ఉన్నారని అన్నారు. సభ్యులు ఎవరైనా అకాల మరణం చెందినట్లయితే ఎర్ర చెరువు చేపల పెంపకం సొసైటీ ఆధ్వర్యంలో చనిపోయిన కుటుంబానికి 40 వేల రూపాయలు అందజేసే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఇటీవల చనిపోయిన ముగ్గురు కమిటీ సభ్యులకు దుబ్బతండా గ్రామానికి చెందిన బానోత్ రామచంద్రు, అదే గ్రామానికి చెందిన బానోత్ సేవ, కాకర్ల గ్రామానికి చెందిన దొప్ప నాగేశ్వరరావు కుటుంబాలకు 40 వేల రూపాయలు చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు జల్లిక రాధాకృష్ణ, గోగుల వెంకటేశ్వర్లు, నాగయ్య పలువురు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయండి, నేనూ సహకరిస్తా...

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 13**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇల్లందుల లింగస్వామి సర్పంచిగా, మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకులు వద్దె భూపాల్ రెడ్డి తల్లి వద్దే అండమ్మ ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయన సహాయ సహకారాలు అందించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు.ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రసిద్ధ దేవాలయానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అనుసంధానంగా ఉన్నటువంటి ఎల్లారెడ్డి గూడ గ్రామంలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తే గ్రామం మరింతగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని,మీరు అందుకు కావాల్సిన ప్రణాళికలు కార్యా చరణలో పెట్టండి, నేనూ మీకు సహకరిస్తా అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చిట్యాల మండలంలో గెలిచిన కొత్త సర్పంచులు వీరే..

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలంలోని 18 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారి వివరాలు ఇలా.. పెద్దకాపర్తిలో కాటం వెంకటేశం (కాంగ్రెస్), చిన్నకాపర్తిలో ఆవుల సుందర్ యాదవ్ (కాంగ్రెస్), వనిపాకలలో కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్), బొంగోనిచెర్వులో కట్ల ఆశయ్య (కాంగ్రెస్), వట్టిమర్తిలో మేడి శ్రీలత (కాంగ్రెస్), నేరడలో మిరియాల వెంకటేశం (కాంగ్రెస్), సుంకెనపల్లిలో ఆవుల సునీత (కాంగ్రెస్), ఎలికట్టెలో సాగర్ల యాదమ్మ (కాంగ్రెస్), పిట్టంపల్లిలో అందె అందాలు (కాంగ్రెస్), ఉరుమడ్లలో సాగర్ల భానుశ్రీ (కాంగ్రెస్), తాళ్లవెల్లంలలో జోగు సురేష్ (కాంగ్రెస్), ఆరెగూడెంలో నాగంపల్లి శ్యాంసుందర్ (కాంగ్రెస్ రెబల్) అభ్యర్థులు విజయం సాధించారు. గుండ్రాంపల్లిలో బత్తుల లక్ష్మీప్రసన్న (బీఆర్ఎస్), ఏపూరులో పాలెం మహేష్ (బీఆర్ఎస్), వెంబావిలో గుణగంటి అలివేలు (బీఆర్ఎస్), పేరేపల్లిలో రూపని సోనియా (బీఆర్ఎస్), బోయగుబ్బలో రేగులగడ్డ స్వామి (బీఆర్ఎస్), వెలిమినేడులో బొంతల చంద్రారెడ్డి (సీపీఎం) సర్పంచ్ అభ్యర్థు లుగా ఘన విజయాన్ని సాధించారు. మండలంలో మొత్తం 18 సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 5, సీపీఎం 1, కాంగ్రెస్ రెబల్ 1 స్థానాల్లో గెలుపొందారు.

# ప్రజా తీర్పును శిరసా వహిస్తాము

**బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్**



**కట్టంగూర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త,** ప్రజా తీర్పును శిరసా వహిస్తామని కట్టంగూరు గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుచ్చాల నాగమ్మవెంకన్నగౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ప్రజలు ఏ బాధ్యత ఇచ్చినా కూడా ఆ బాధ్యతను తాము తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. తాము ఓటమితో కుంగిపోకుండా మరింత సేవ చేసి ప్రజలకు చేరువవుతామని అన్నారు. ప్రజా సేవ తమ ధ్యేయమని, తాము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. దాదాపు మాపై నమ్మకంతో తమ అమూల్యమైన ఓట్లు వేసిన కట్టంగూర్ మండల కేంద్రంతోపాటు, గాంధీనగర్, ఇందిరమ్మ కాలనీ, పద్మశాలికాలనీ, అంబేద్కర్ నగర్, రామ్ నగర్, అంబటివాగు, మిరసాహెబ్ గూడెం ప్రజలకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇన్ని రోజులపాటు తమ వెంట ఉండి తమ కోసం శ్రమించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పుడు వమ్ము చేయకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు.

# మామను చంపిన కేసులో అల్లుడు,తల్లిదండ్రుల అరెస్ట్

## -డీఎస్పీ తిరుపతిరావు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్13,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో మామను చంపిన అల్లుడు కేసును 24గంటల్లో చేదించి నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మహేందర్ రెడ్డితో కలసి వివరాలు వెల్లడిస్తూ మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలం మర్రిగూడెం శివారు బోజ్యతండాకు చెందిన లాలునాయక్ తన కూతురు సాయిలహరిని కురవి మండలం గుండ్రాతిమడుగు శివారు పెద్దతండాకు చెందిన నిందితుడు గుగులోతు గాంధీబాబుకు ఇచ్చి వివాహం చేయగా వారు ప్రస్తుతం పట్టణంలోని మిల్ట్రీకాలనీలో నివాసం ఉంటున్నారు. నాటి



నుండి అదనపు కట్నం కోసం తన తల్లిదండ్రులు, చెల్లెలుతో కలసి వేదిస్తున్నాడని గతంలో భర్త,అత్తమామలపై కేసు పెట్టగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసి కూతురుని వారి ఇంటికి తీసుకెళ్లారన్నారు. అప్పటి నుండి కేసును వెనక్కి తీసుకోవాలని, అధనపు కట్నం తీసుకరావాలని తీవ్రంగా హింస్తున్నారన్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి కూడా గొడవ పడుతుండగా విషయాన్ని తన తండ్రి లాలునాయక్‌కు చెప్పగా తన కుమారుడు ప్రదీప్‌ను తీసుకొని వెళ్లగా అందరు కలసి వారిపై దాడి చేయడంతో లాలునాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు.

దీంతో కుమారుడు ప్రదీప్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని 24గంటల్లో నిందితులు గుగులోతు గాంధీబాబు, గుగులోతు సీతారాం, గుగులోతు కవిత లను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్‌స్పెక్టర్, ఎస్సై షకీర్, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# ఎన్నికల విధుల పారితోషకాన్ని ఇప్పించాలి

చిన్నగూడూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు వారికి కేటాయించిన మండలంలో విదులు నిర్వహించడానికి చిన్నగూడూరు మండలానికి ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. వారికి కేటాయించబడిన గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం విధులు నిర్వహించడానికి వచ్చిన అధికారులకు మొండిచేయి చూపడంతో రెండు రోజులకు సంబందించిన ఎన్నికల పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగోలిగూడెం మేఘ్యతండా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో ఉండబడిన అధికారులు 32మంది ఉండగా వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన పారితోషికాన్ని ఎంపిడివోను అడుగగా కలెక్టర్ నుండి ఎలాంటి సమాచారం రాలేదని చెప్పడంతో అక్కడకు చేరుకున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు మధుకర్‌బాబుకు విషయాన్ని వివరించగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని బదులిచ్చారు. అధికారులు మాత్రం మాకు రావాల్సిన పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.

# రైల్వే మెయింటనెన్స్ ప్రాజెక్టు మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్13,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన రైల్వే మెగా మెయింటనెన్స్ ప్రాజెక్టును ఈ ప్రాంతంలోనే నిర్మించాలని ప్రాజెక్టు సాధన కమిటీ ఛైర్మన్ డోలి సత్యనారాయణ కోరారు. శనివారం స్థానిక గంగపుత్ర భవన్‌లో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి రైల్వే ప్రాజెక్టు ఇక్కడే నిర్మించాలని రైల్వే పెద్దలను, ప్రజాప్రతినిధులను కలసి విజ్ఞప్తులు అందజేశామని ఇక చేయాల్సింది ప్రజా ఉద్యమమే అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు ప్రాజెక్టు వల్ల జరిగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రాజెక్టు తరలిపోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకరావాలన్నారు. ఈ సమావేశంలో మైస శ్రీనివాస్, మార్నేని వెంకన్న, ఖలీల్, రాజమౌళి, పీరయ్య, పిల్లి సుధాకర్, మండల వెంకన్న, ఫరీద్, రవి, ఎల్లయ్య, లక్ష్మణ్, నాగయ్య, వెంకన్న, సత్యనారాయణ, రామచంద్రు, శ్రీనివాస్, ప్రేమ్‌చంద్‌వ్యాస్, సమ్మయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, గోపాల్, విష్ణువర్ధన్, జాని, యాకయ్య, లింగయ్య, పాషా, యాకయ్య, ఉపేందర్, వెంకన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# అనాధగా మారిన పూర్వ విద్యార్థికి చేయూత

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్13,ప్రభాతవార్త:



జిల్లాలోని సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామంలో బచ్చలకూర వెంకన్న ఇటీవల అకాల మరణం చెదడంతో తల్లి, తండ్రి లేక అనాధగా మారిన పూర్వ విద్యార్థి బచ్చలకూర మౌనికను నాడు కొత్తూరు(సి)ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా చేసి పదవీవిరమణ పొందిన గుగులోతు కిషన్‌నాయక్ తన సొంత ఖర్చులతో 50కేజిల బియ్యాన్ని సహాయంగా అందజేశారు. విద్యార్థి చదువు కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. దుడ్డెల రామ్మూర్తి, మన్సూర్, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శభరీష్

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 13.



మండలంలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఆదివారం జరుగబోతుండటంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శభరీష్,డిఎస్పీ తిరుపతి రావు,మండలంలోని కొత్తపేట,బయ్యారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అలాగే పోలీస్ బందోబస్తుతో పాటు,ఓటర్లకు మౌళిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.మండల కేంద్రంలో ఎన్నికలు జరుగుతున్న తీరును గార్ల బయ్యారం సీఐ రవి కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.మండలంలో సమస్యాత్మక గ్రామపంచాయతీలను ముందుగానే గుర్తించి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట ఎస్ఐలు తిరుపతి, మైబూబీ,హెడ్ కానిస్టేబుల్స్, ఇతర పోలీస్ సిబ్బంది,ఎన్నికల పర్యవేక్షకులు, తదితరులున్నారు.

# భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

## -హైకోర్టు న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ వినతి

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం క్యాంపునకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ ను శనివారం భద్రాచలం బాస్ అసోసియేషన్ కార్యవర్గం ఐటీసీ పిఎస్పీడీ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఒక అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటా దేవదానం మాట్లాడుతూ... భద్రాచలం, మణుగూరు ప్రాంతాల నుండి 600కు పైగా సెషన్స్ ట్రయల్ కేసులు కొత్తగూడెంలో పెండింగ్‌లో ఉన్నాయని,5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతమైన ఇక్కడి నిరుపేద గిరిజనులకు కొత్తగూడెం ప్రయాణం వల్ల తీవ్ర ఆర్థిక భారం, అసౌకర్యం కలుగుతోందని,గిరిజనులకు సత్వర న్యాయం అందించడం అత్యవసరమని,కొత్తగూడెం నుండి ఒక అదనపు సెషన్స్ కోర్టును భద్రాచలానికి మార్చాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్ , జనరల్ సెక్రెటరీ పుసాల శ్రీనివాస చారి,సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, , టీ. చైతన్య మోహనకృష్ణ బి.రామకృష్ణ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆల్ పెన్షనర్స్ సంఘ డివిజన్ మహాసభ జయప్రదం చేయండి

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. పట్టణంలోని జీయర్ స్వామి మఠంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి జరుగుతాయని,ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల నుండి సంఘం నిర్వహించిన కార్యకలాపాలను చర్చించి రాబోయే కాలంలో మా పెన్షనర్ల యొక్క సమస్యలు పరిష్కారాన్ని ఏ విధంగా నెరవేర్చుకోవాలి,అనేటువంటి అంశాలపై చర్చలు జరుగుతాయని, ఈ సభలో భద్రాచలం శాసనసభ్యుడు డా. వెంకటరావు, భద్రాచలం మేజర్ పంచాయతీ ప్రెసిడెంట్ పూనెం కృష్ణ, భద్రాచలం ఏ టి ఓ విష్ణు రావు, ఎస్ టి ఓ టి సుభద్ర, ఏపీఆర్పిఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మచ్చ రంగయ్య, ఏపీ ఆర్పిఏ రాష్ట్ర కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, పాల్గొంటారని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కెసెల్వి ప్రసాద్ ,కోశాధికారి డి. కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన జెసి

చిన్నగూడూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా చిన్నగూడూరు మండలకేంద్రంలోని మండల పరిషత్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ శనివారం పరిశీలించారు. మండలంలోని 9గ్రామ పంచాయతీలకు 81వార్డులకు గాను 81పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి పంపిణీ తరలించు విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నాడు.

# పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తత అవసరం

**ముదిగొండ ప్రభాతవార్త:**

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అడిషనల్ డీసీపీ (లా !! ఆర్డర్) ప్రసాద్ రావు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ముదిగొండ, కూసుమంచి మండలాలకు చెందిన ఎన్నికల బందోబస్తు సిబ్బందికి విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా జరగాలంటే పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల్లో నిరక్ష్యంల్లో లేదా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు



సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.

## ముదిగొండలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ రోజున సిబ్బంది ముందుగానే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు



సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ డా. శ్రీజ అన్నారు.

# ఆర్ఓపై బిఆర్ఎస్ అభ్యర్ధి పోలీసులకు ఫిర్యాదు

**మధిర డిసెంబర్ 13 ప్రభాతవా**



మధిర మండల పరిధిలోనివంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల అధికారి ( రిటర్నింగ్ ఆఫీసర్) తను గెలిచినా కూడా ఎన్నికల ఫలితాలను ప్రకటించకుండా మరో వ్యక్తి గెలిచినట్లు ప్రకటించడంపై శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 11 వ తారీకు నిర్వహించిన వంగవీడు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోలింగ్ అనంతరం పారదర్శకంగా నిర్వహించిన కౌంటింగ్ లో మూడు ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ప్రత్యక్షంగా గెలిచినట్లు వెల్లడైనప్పటికీ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సిద్దిపోగు ప్రసాద్ రీకౌంటింగ్ కోరగా రెండోసారి కౌంటింగ్ లో కూడా తనకు 2 ఓట్లు మెజారిటీ వచ్చిన కూడా గెలుపును ప్రకటించకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు ఓట్ల మెజారిటీతో గెలిచినట్లుగా ప్రకటించి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వాధనలను వివరించే విషయాన్ని కూడా పట్టించుకోలేదని బాధితురాలు పేర్కొన్నారు. శనివారం ఆర్వో వేల్పుల జయరాజ్ వంగవీడు గ్రామంలో ఉన్న తన ఇంటి వద్దకు వచ్చి తనే తప్పు చేయలేదని కావాలంటే నలుగురు వ్యక్తులను తీసుకొని ఎండిఓ ఆఫీస్ కు వస్తే మళ్లీ బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేసి లెక్కించి నిజానిజాలు తెలుస్తాయి చెప్పడం జరిగిందని, ఆయన మాటలు నమ్మి తాను ఎంపీడీవో ఆఫీస్ కు వస్తుండగా మార్గ మధ్యలో ఎన్నికల అధికారి ఎదురై బెదిరింపులకు పాల్పడుతూ నీ ఓటమిని అంగీకరిస్తూ సంతకం పెట్టాలని బెదిరింపు ధోరణితో మాట్లాడారని వెంటనే తను పరిస్థితిని గమనించి అక్కడి నుండి వెళ్ళిపోయి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జరిగిన పరిస్థితులు చూస్తే తనకు న్యాయంగా దక్కిన గెలుపును రాకుండా చేశారని, ఓడిపోయిన వ్యక్తి నాలుగు ఓట్లతో గెలిచినట్లుగా ఫలితాన్ని మార్చార ని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని దొండపాటి నాగమణి పోలీసులను, అధికారులను కోరారు.

# నేడే రెండో విడత పంచాయతీ పోరు

**మిర్యాలగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

నేడు జరుగనున్న రెండో విడత పంచాయతీ పోరుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా పది మండలాల్లో మొత్తం 281 సర్పంచ్, 2408 వార్డులు ఉండగా, ఏకగ్రీవాల అనంతరం 241 సర్పంచ్ స్థానాలకు, 1832 వార్డు సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంతో పాటు వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల సెంటర్లను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ శనివారం పరిశీలించి పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రి తీసుకొని తమకు కేటాయించిన పీ ఎస్ లకు పోలీస్ బందోబస్త్ నడుమ తరలి వెళ్లారు. .. మిర్యాలగూడ డివిజన్లో మండలాల వారీగా ఎన్నికలు జరుగనున్న గ్రామాల వివరాలు...... అడవిదేవులపల్లి మండలంలో 13 సర్పంచ్ స్థానాలు ఉండగా రెండు ఏకగ్రీవం కాగా మిగిలిన 11 స్థానాలతో పాటు, 91 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. అదేవిధంగా అనుములలో 24 సర్పంచ్ స్థానాలకు 4 ఏకగ్రీవం కాగా 19 స్థానాలకు ఎన్నికలు జరగనుండగా మరొక గ్రామమైన పేరూరులో ప్రజలు నామినేషన్ వేయకపోవడంతో అక్కడ ఎన్నిక నిలిచిపోయింది. అనుములలో 202 వార్డులు ఉండగా 50 ఏకగ్రీవం కాగా 138 స్థానాలకు, దామరచర్లలో 35 సర్పంచ్ స్థానాలు ఉండగా 1 స్థానం ఏకగ్రీవం కాగా 34 స్థానాలకు, 302 వార్డులు ఉండగా 83 ఏకగ్రీవం కాగా 219 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మాడ్గులపల్లిలో 27 సర్పంచ్ స్థానాలు ఉండగా 5 ఏకగ్రీవం కాగా 21 స్థానాలకు ఎన్నికలు జరగనుండగా ఇందుగుల గ్రామంలో హైకోర్టు ఉత్వర్వుల మేరకు ఎన్నిక నిలిచిపోగా 228 వార్డుల్లో 43 ఏకగ్రీవం కాగా 177 స్థానాలకు, అదేవిదంగా మిర్యాలగూడ మండలంలో 46 సర్పంచ్ స్థానాలకు రెండు ఏకగ్రీవం కాగా 44 స్థానాలకు, 394 వార్డులకు గాను 58 ఏకగ్రీవం కాగా 336 స్థానాలకు ఎన్నిక జరుగనుంది. నిడమనూరులో 28 సర్పంచ్ స్థానాలకు, 258 వార్డులకు 36 ఏకగీ్రవం కాగా 218 స్థానాలకు, పెద్దవూరలో 28 సర్పంచ్ స్థానాలకు 4 ఏకగ్రీవం కాగా 24 స్థానాలకు, 244 వార్డులకు గాను 42 స్థానాలు ఏకగ్రీవం కాగా 202 స్థానాలకు, త్రిపురారంలో 32 సర్పంచ్ స్థానాలు ఉండగా 8 ఏక్పంచ్ స్థానాలు, 553 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. కాగా మిగిలిన 241 సర్పంచ్ స్థానాలకు, 1832 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఉనియవరలక్షి ్మ, సూపర్డెంట్ పీ కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**మధిర డిసెంబర్ 13 ప్రభాతవార్త**

జాతీయస్థాయిలో నవోదయ పాఠశాలలో ప్రవేశంకోసం నిర్వహించే జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష శనివారం మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది. ఆంగ్ల,తెలుగు మధ్యమాలలో నిర్వహించిన ఈ పరిక్షకు 178 మంది విద్యార్థులకు గాను 150 మంది విద్యార్థులు హాజరుకాగా, 28 మంది అబ్సంట్ గా నమోదు కావడం జరిగిందని మండల విద్యాశాఖధికారి వై ప్రభాకర్ తెలిపారు. ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించడానికి కృషి చేసిన, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఇన్విజిలేటర్స్ కు, పోలీస్ అధికారులకు, ఆరోగ్య సిబ్బందికి, ప్రెస్ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరీక్షలకు పాలేరు నవోదయ నవోదయ విద్యాలయ సమితికి చెందిన టీ.జ్యోతి సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్ గా మధిర మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ బ్లాక్ లెవర్ అబ్జర్వ్ గా పెన్మత్స భీమరాజు సెంటర్ సూపరింటెండెంట్ గా, పరిక్ష నిర్వాహకులుగా మేడేపల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ ద్విచక్ర వాహనం,కిలో 120 గ్రాముల గంజాయి స్వాధీనం

**భువనగిరి రూరల్ డిసెంబర్13 ప్రభాతవార్త:**



గంజాయి విక్రయిస్తూ వ్యక్తి పట్టుపడ్డ సంఘటన గూడూరు టోల్ ప్లాజా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాలిలా హైదరాబాద్ ఎస్టిఎఫ్ ఎక్సైజ్ టీం సమాచారంతో భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా భువనగిరి మండలం అనంతరం గ్రామానికి చెందిన పండుగ భానుచందర్, బొబ్బల నరేందర్ రెడ్డి ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అనుమానితులుగా తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో బొబ్బల నరేందర్ రెడ్డి పరార్ కాగా భానుచందర్ వద్ద కిలో 120 గ్రాముల గంజాయి పట్టుబడడంతో ద్విచక్ర వాహనంతో పాటు భానుచందర్ని అదుపులోకి తీసుకొని ఏ 1గా కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు,ఏ 2గా పరారైన నరేందర్ రెడ్డి పై కేసు నమోదు చేసి నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిచందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి, డ్రగ్స్ ని విక్రయించిన, నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను సేవించినా వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

**రామన్నపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

రెండవ విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులకు, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు సిబ్బంది ఉన్నారు.

## అనుబోస్ మహిళా కళాశాలకు అవార్డు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



ఉన్నత విద్య రంగంలో విశేష సేవలందిస్తున్న అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఉమెన్స్ సంస్థకు ప్రతిష్టాత్మక "ఈటీ. టెక్ ఎక్స్ ఫ్యూచర్ రెడీ హయ్యర్ ఎడ్యుకేషన్ అవార్డు 2025ఖిఖి ను హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్ (హాల్4) హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అవార్డును కళాశాల చైర్మన్ డాక్టర్ టి. భరత్ కృష్ణ కి ప్రదానం చేశారు. "ఫ్యూచర్ రెడీ క్యాంపుసెస్: ఇన్నోవేషన్, ఎంప్లోయబిలిటీ అండ్ గ్లోబల్ ఎంగేజ్మెంట్" అనే థీమ్తో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి కాంక్లేవ్లో, విద్యలో ఇన్నోవేషన్, విద్యార్థుల ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో అనుబోస్ ఇన్స్టిట్యూట్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్య రంగానికి చెందిన ప్రముఖులు ఈ కాన్ క్లేవ్ పాల్గొని నూతన జాతీయ విద్యా విధానం , గ్లోబల్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ అకాడమియా అనుసంధానం వంటి అంశాలపై చర్చించారు. ఈ అవార్డు ద్వారా అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విమెన్స్) సంస్థ విద్యా రంగంలో సాధించిన ప్రగతి మరింత వెలుగులోకి వచ్చింది.

## చుంచుపల్లి మండలంలో నేడే పోలింగ్

### 17 పంచాయతీలకు,159 వార్డులకు ఎన్నికలు

**చుంచుపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



మండలంలోని రెండవ దశ పంచాయతీ ఎన్నికలుఎన్నికల్లో భాగంగా చుంచుపల్లి మండలంలోఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో 17 పంచాయతీలకు, 159 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 18 పంచాయతీల్లో విద్యానగర్ కాలనీ పంచాయితీ ఏకగ్రీవం కాగా 168 వార్డులో గాను తొమ్మిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 17 పంచాయతీలకు 159 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి మండలంలో మొత్తం 35,563 ఓటర్లు ఉన్నారు. కొత్తగూడెం క్లబ్ నుండి మండలంలోని 17 పంచాయితీల సంబంధించిన పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది ఇప్పటికే చేరుకున్నారు. పోలింగ్ మెటీరియల్ వెంట తీసుకొని వెళ్లారు 30 పోలింగ్ ప్రాంతాల్లో నూట యాభై తొమ్మిది159 పోలింగ్ కేంద్రాల్లో పిఓలు 202 ,ఎంపీ ఓలు 302 మొత్తం 504 సిబ్బంది విధులు నిర్వహించనున్నారు ఆయా పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు చేశారు ఆదివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ జరగనున్నందున రెవెన్యూ అధికారులు ఎన్నికల అధికారులు బూత్ స్థాయిలో ఏజెంట్లు నియామకాన్ని కూడా పూర్తి చేశారు .కలెక్టర్ నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నతో పోలింగ్సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచనున్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకుమధ్యాహ్నం ఒకటిన్నర పోలింగ్ ఉంది రెండు గంటల నుంచిబ్యాలెట్ బాక్సులు తెరిచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలుపెట్టి సాయంత్రం 5 గంటలకు గెలుపోవటములను తెలుపనున్నారు.



# నేడే సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం

**అందరి దృష్టి స్థానికం పైనే**

**మిశ్రమ ఫలితాలు వస్తాయని అంచనా**

**మొదటి దఫా ఫలితాలే**

**పునరావృతం అవుతాయా?**

**కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత 7 మండలాల్లో ఆదివారం ఉదయం పోలింగ్ జరగనుంది అయితే అందరి దృష్టి ఎన్నికల ఫలితాలపై కేంద్రీకృతమైనట్లు తెలుస్తోంది ఏ పార్టీ గెలుస్తుంది ఏ పార్టీ ఓటమి చదివి చూస్తుంది ప్రజలు తీర్పు ఎటువైపు ఉండనుంది అనే విషయాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి మొదటి జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతిపక్షాలు గట్టి పోటీ చేసినట్టు తెలుస్తోంది కొన్ని మెడలో అయితే ఐదు పది ఓట్ల తేడాతోనే అభ్యర్థులు గెలుపు ఓటములు నిర్ణయించబడ్డాయి ఎన్నికల్లో మిస్టర్ ఫలితాలు వస్తాయా లేక అధికార పార్టీకి మరల అవకాశం కల్పిస్తారా అనే అంశాలు వెల్లడి కానున్నాయి

**నోటుకు ఓటు పడనుందా**

పంచాయతీ ఎన్నికల్లో శనివారం అర్ధరాత్రి నుంచి బరిలో ఉండే అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఇచ్చి దా పార్టీకి ఓట్లు వేయాలని కోరినట్లు తెలుస్తోంది అయితే నోట్లు తీసుకున్న ఓటర్లు ఆ నోటి ఇచ్చిన వాళ్ళకి ఓటు వేస్తారా లేక తమకు నచ్చిన వారికి ఓటు వేసి గెలిపిస్తారా అనే విషయం మరికొద్ది క్షణాలు తెలియనుంది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు పోలింగ్ ఆ తర్వాత కౌంటింగ్ తర్వాత ఫలితాలు వెల్లడిగా ఉండడంతో అభ్యర్థులతో పాటు రాజకీయ నాయకులు స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**మొదటి దశ ఫలితాలే మరల పునరావృతమా?**

పంచాయతీ ఎన్నికల నిర్వహణ భాగంగా మొదటి దశ జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రతిపక్షాలు గట్టి పోటీ అయితే ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోండి ఇవే ఫలితాలు రెండో విడుదల జరిగే ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయి అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు తుంచిపల్లి పాల్వంచ మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుంది అయితే స్థానికంగా సిపిఐ నుంచి ఎమ్మెల్యే కూలిపోయిన సాంబశివరావు ఉండగా ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తారా లేక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారా అనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కాకర్లలో పంచాయతీ రాజకీయం గరం..గరం ..

**పంచాయితీ పోరులో కాంగ్రెస్ త్రిముఖం ..**

**బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ సపోర్ట్.. నువ్వా,**

**నేనా అంటూ అభ్యర్థుల ప్రచారం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**




మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ కాకర్ల గ్రామం. ఈ గ్రామ పంచాయతీలో కాకర్లతో పాటు దుబ్బతండా రెండు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కాకర్ల గ్రామపంచాయతీలో మొత్తం 2357 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటి నుంచి కాకర్ల పల్లె రాజకీయం గరంగరంగా మారుతూ వస్తోంది. స్థానిక ఎన్నికలు కావడంతో రాజకీయ పార్టీల మద్దతుతోనే అభ్యర్థులు బరిలో ఉంటారు. కానీ పార్టీ గుర్తులు లేకపోయినా అభ్యర్థుల ఎంపిక మాత్రం రాజకీయ పార్టీలదే ఫైనల్ అవుతోంది. ఈ సమీకరణలతోనే కాకర్ల గ్రామపంచాయతీలో కూడా అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ వామపక్షాలైన సిపిఎం, సిపిఐ పార్టీలు ఒకదానికొకటి కొద్దో గొప్పో తేడాతో బలంగానే ఉన్నాయి. కాకర్ల గ్రామపంచాయతీని ఏకగ్రీవం చేసేందుకు పార్టీల ప్రముఖులు, గ్రామ పెద్దలు రెండు మూడు రోజులపాటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమాలోచనలు జరిపారు. కానీ ఏకగ్రీవానికి కార్యరూపం దాల్చలేదు. చివరకు ఎన్నికల బరిలో నిలిచేందుకే రాజకీయ పార్టీలు మొగ్గు చూపాయి. నామినేషన్ల దాఖలు సమయం నాటికి గ్రామంలో ఉన్న రాజకీయ పార్టీల పొత్తులు, అభ్యర్థుల ఎంపిక విషయం పార్టీల రంగులను కూడా మార్చేశాయి. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత అభ్యర్థుల తుది జాబితా వెల్లడితో రాజకీయ సమీకరణలు, పొత్తులు తేటతెల్లమయ్యాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన రాజకీయ వర్గాలు సర్పంచ్ తో పాటు వార్డులకు విడివిడిగా మూడు ప్యానెల్స్ పోరుకు నిలిపాయి. గ్రామంలో ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాకర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానంతో పాటు పాలకమండలిని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు పానెల్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికల ప్రచార సమయం ముగింపు వేళతోపాటు పోలింగ్ తేదీకి మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఆయా పార్టీల కూటములు ప్రచార వేగాన్ని మరింత పెంచాయి. గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తూ నువ్వా, నేనా అంటూ రాజకీయ సత్తా చాటేందుకు పార్టీలు ఎత్తుగడలు సంధిస్తున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నాయి. చలిని సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు తమ అభ్యర్థులతో కలిసి నాయకులు ఇంటింటి ప్రచారాలను ముమ్మరంగా చేస్తున్నారు. కాకర్ల గ్రామంలో పంచాయతీ ఎన్నికల సమరం చివరకు కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థుల మధ్యనే పోటీ సాగుతున్న వాతావరణంగా కనిపిస్తుంది. ఈ మూడు ప్యానెల్స్ కు బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలుపుతూ వారి అనుకూల అభ్యర్థుల గెలుపు కోసం శ్రమిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయింపు జరగడంతో దుబ్బతండా ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు అభ్యర్థులను పోటీలో నిలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పాలక మండలిని కైవసం చేసుకునేందుకు రాజకీయ ఆధిపత్యం కోసం పార్టీలు ప్రత్యేక దృష్టి సారించడంతో గ్రామంలో ఎక్కడ చూసినా రాజకీయ సందడి నెలకొంది.

# ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే. గోపికృష్ణ**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**




ఈ నెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర ఐదవ సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ జే గోపికృష్ణ కోరారు. శనివారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్ న్యాయవాదుల హక్కులు, సమస్యలు, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక, ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా, ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ (జేసీజే), అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపిపి) తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని అన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే, బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా చేసుకొని, సమానత్వం, న్యాయం, సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ, వృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహాసభను అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ సభ్యులు భానుప్రియ, యెర్రా కామేష్, సాధిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్, వడ్లకుండ హరి తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు

**సమస్యాత్మక గ్రామాల్లో అడిషనల్ డీసీపీల పర్యవేక్షణ**

**1059 కేసుల్లో 7129 మందిని బైండోవర్**

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**

**క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

.రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. రెండో విడత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే పోలీస్ బలగాలు చేరుకున్నాయని అన్నారు. ప్రజల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అడిషనల్ డిసిపిల పర్యవేక్షణలో పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న మండలల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీలలో సరియైన పత్రాలు లేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షల విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే 1059 బైండోవర్ కేసుల్లో 7129 మందిని బండోవర్ చేసినట్లు వివరించారు. రెండో విడతల పోలింగ్ లో 77 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో గెలుపొందిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.




## పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు మరింత అప్రమత్తంగా ఉండాలి: అడిషనల్ డీసీపీ లా అర్డర్



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సిఐలు రాజు, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# బాలోత్సవ్ వేడుకలో రేజోనెన్స్ విద్యార్థుల విజయ దుందుభి

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 13, ప్రభాత వార్త:

ఖమ్మం జిల్లాలో బోడేపూడి విజ్ఞాన కేంద్రం బీవీకే ఆన్ ఎస్ పి క్యాంపు లో జిల్లా స్థాయి బాలోత్సవ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలు ఉపన్యాస పోటీ, వ్యాసరచన, డ్రాయింగ్, శాస్త్రి యనృత్యం , జానపదనృత్యం, స్పెల్ బీ, బెస్ట్ ఫ్రమ్ వెస్ట్ కథలు, ఫాన్సీ డ్రెస్ పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీలో ముఖ్యంగా విద్యార్థులు వివిధ జాతీయ నాయకులు, స్వాతంత్ర్యసమరయోధులు, సామజిక సందేశాలు, పురాణ పాత్రలు వంటి వేశాదారనలతో ప్రదర్శించారు. ఆఫియ కు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర



కుమార్ కరెస్పాండెంట్ నీలిమ అభినందించారు. ప్రిన్సి పాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెండున్నర దశాబ్దాల కృషికి పురస్కారం

**ప్రియదర్శిని విద్యా సంస్థలకు హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సెన్స్ అవార్డు**

**అవార్డు అందుకున్న కాటేపల్లి నవీన్ బాబు**

ఖమ్మం విద్యా విభాగం ప్రభాత వార్త:


దేశంలో విద్యా సంస్థలలో అత్యున్నత స్థాయికి చేరుకుని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సంస్థలను గుర్తించి వాటికి అరుదైన గౌరవం ఇస్తున్న విద్యా శిక్షణా రంగ సంస్థ ఎట్ టెక్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 20242025 సంవత్సరానికి గాను హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సెన్స్ అవార్డు ను ప్రియదర్శిని విద్యా సంస్థలకు ప్రకటించింది.. శనివారం హైదరాబాద్ హైటెక్స్ లో వైభవంగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుకు అందించారు. తమ ఇరవై ఐదు సంవత్సరాల నిరంతర కృషికి, విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దిన విధానాలకు దక్కిన గుర్తింపుగా తాము ఈ అవార్డును స్వీకరిస్తున్నామని నవీన్ బాబు హర్షాన్ని వ్యక్తం చేశారు..గత రెండున్నర దశాబ్దాలుగా సంస్థ అభ్యున్నతికి దోహదం చేసిన తమ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల అండతోనే ఈ రోజు ఈ పురస్కారం లభించిందని అన్నారు.



తమ కళాశాల చైర్మన్ స్ఫూర్తితో మరింత అభివృద్ధి దిశగా పయనిస్తామని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ వి. రామారావు, నయీంపాషా, డైరక్టర్ శ్రీ రామినేని. చలపతిరావు, అకడమిక్ డైరెక్టర్ యం. శివకుమార్, వివిధ విభాగాల కీళ్ల, హెచ్.ఓ.డిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తమ సంస్థ సాధించిన మైలురాయి కి ఆనందం వ్యక్తం చేశారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు పురస్కారాలు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 13, ప్రభాత వార్త :



స్మార్ట్ కిడ్జ పాఠశాల కు మూడు జాతీయ పుర స్కారాలు లభించాయి. హైద రాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో 2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం, ట్రయిల్ బ్లేజర్ పురస్కారం, పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి. ప్రముఖ బాలీవుడ్ నటుడు , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. 13 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో , సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను , పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను, చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు , కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు, పలు విద్యాసంస్థలు అభినందనలు తెలిపారు.

# మహారాష్ట్ర వాసికి అన్ని తనైనా అన్నం

ఖమ్మం అర్బన్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త )

అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు మతిస్థిమితం లేని మహారాష్ట్ర వాసికి అన్ని తానై నిలచి తుదకు వారి కుటుంబ సభ్యులకు చేర్చి వారి కుటుంబంలో ఆనందాలు నింపారు. వివరాలకు వెళ్తే ఆగస్టు నెలలో మహబూబాబాద్ జిల్లా గార్ల పరిధిలో ఒక 40 సంవత్సరాల మతి స్థిమితం లేని వ్యక్తి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటే గార్ల పోలీసులు ఆ వ్యక్తి ని పట్టుకుని అన్నం సేవా ఫౌండేషన్ కు అప్పగించారు. అన్నం శ్రీనివాసరావు ఆ వ్యక్తిని



చేరదీసి అవసరాలు తీర్చి వైద్యం చేయించగా కోలుకొని తన పేరు షేక్ నయీం అని, తన ఊరి పేరు చమన్ నగర్, బద్నెర పోస్ట్, అమరావతి జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం అని తన వివరాలు తెలుపగా , అతని కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకొని సమాచారం అందించగా శనివారం అతన్ని తీసుకెళ్ళడానికి అతని కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ కు రాగా చనిపోయాడు అనుకున్న వ్యక్తిని తిరిగి చూసేసరికి వారి ఆనందానికి అవధులు లేవని అన్నారు. ఈ సందర్భంగా వారు అన్నం శ్రీనివాసలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావు తో పాటు అన్నం సభ్యులు పాల్గొన్నారు.

# నెరవేర్చిన మొదటి హామీఇచ్చిన మాట కట్టుబడి ఉన్నాం

## మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం, ప్రభాత వార్త డిసెంబర్ 13**

మొండికుంట గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ మర్రి సంధ్య ఆ స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబాల్లో దురదృష్ట వశాత్తు ఎవరైనా మృతి చెందినట్లయితే వారి కుటుంబ ఆర్థిక వెసులుబాటు కోసం దహన సంస్కారాల నిమిత్తం మృతుని కుటుంబానికి తక్షణమే పదివేల రూపాయలు ఇస్తానని గ్రామ పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు.శనివారం రోజు మొండికుంట గ్రామంలో వెల్డర్ సిరసవాడ శ్రీనివాస్ అనారోగ్య రీత్యా మృతి చెందడంతో శ్రీనివాస్ ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటించి,ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆశీర్వదించారని,తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని,ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్క హామీ నెరవేర్చటం తమ లక్ష్యమని,అదే క్రమంలో గ్రామ పంచాయతీ ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలియచేశారు.సర్పంచ్ గా గెలిచిన రెండవ రోజే ఇచ్చిన హామీ ని నెరవేర్చిన సర్పంచ్ మర్రి సంధ్య కు గ్రామ పంచాయతీ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కాసరబాద శ్రీనివాస్, ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి,పాటి మన్మథరెడ్డి,వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ,నాయకులు అంబటికర్ర శ్రీను,తాటిపాముల రమేష్,శివ్వారపు డాక్టర్ బాబు,శ్యామల పుల్లారెడ్డి,కళ్లెం ఇంద్రారెడ్డి,రామగిరి భాస్కర్,పగడాల వెంకట రెడ్డి,దారపు శ్రీను,పాయం సీతారాములు,తెల్లం లాలయ్య, యంగలి భిక్షంరెడ్డి,యానాల లావణ్య, పాటి చంద్రకళ, సంగు అరుణ,పాయం ఎర్రయ్య, నగునూరి దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 న క సింగరేణి ఆసుపత్రికి స్పెషాలిటీ వైద్యులు రాక

### మణుగూరు ఏరియా టీబీజీకే ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**

ఈ నెల 14 వ తేదీన కొత్తగూడెం సింగరేణి ప్రధాన వైద్యశాలకు హైదరాబాద్ టి ఎక్స్ హాస్పిటల్ నుంచి సూపర్ స్పెషాలిటీ వైద్యులు రానున్న దృష్ట్యా ఈ అవకాశాన్ని అవసరమైన మణుగూరు ఏరియా కార్మికులు వాటి కుటుంబ సభ్యులు ఉపయోగించుకోవాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.. ముఖ్యంగా కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, మెడికల్ గ్యాస్ట్రో లలో వైద్య సేవలు పొందాలనుకునే వారు యాజమాన్యం కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ సర్పంచులు,వార్డు మెంబర్లు

**పినపాప్రభాతవార్త,డిసెంబర్ 13**

.మండల వ్యాప్తంగా స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు ప్రజలు,అధికారులు, ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.మండల ఇ బయ్యారం గ్రామ సర్పంచ్ వాగబోయిన చందర్రావు, ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ స్వప్న,ఉప సర్పంచ్ శిరీష,టీ కొత్తగూడెం సర్పంచ్ సుమలత,ఉప సర్పంచ్ రావిల్ల నరసమ్మ , దుగినేపల్లి సర్పంచ్ కిరణ్, ఉప సర్పంచ్ సందీప్ రాజ్ కార్యకర్తలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మంగళవారం మణుగూరు క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం ఎమ్మెల్యే నూతన సర్పంచులను ఉపసర్పంచులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఇ బయ్యారం గ్రామ పంచాయతీ ఇన్చార్జి గంగిరెడ్డి వెంకటరెడ్డి, భూపాలపట్నం గ్రామ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, త్రిమూర్తులు,సీతయ్య, సాంబ శివరావు,టీ కొత్తగూడెం ఇన్చార్జి పాడి హేమంత్ రెడ్డి,దుగినేపల్లి ఇన్చార్జి పోకల కేశవార్జున్,బిల్లం సాంబ, సాగర్ రెడ్డి,సుంకరి రమణయ్య తోపాటు విజయానికి తోడ్పడిన ప్రతీ కార్యకర్తలను,నాయకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం 13 మందిపై కేసు నమోదు

**అశ్వాపురం, ప్రభాత వార్త డిసెంబర్ 13**



గొల్లగూడెం గ్రామ పంచాయతీ లో ఇటీవల జరిగిన ఎన్నికల నేపథ్యంలో గెలిచిన,ఓడిపోయిన ఇరువర్గాల మధ్య శుక్రవారం సాయంత్రం ఘర్షణ వాతావరణం ఏర్పడింది.ఓడిపోయిన వర్గంవారు తమ దగ్గర డబ్బులు తీసుకొని తమకు ఓట్లు వేయలేదని వ్యక్తిగత దూషణలకు దిగటంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడటంతో తక్షణమే స్పందించిన పోలీస్ శాఖ ఇరువర్గాలను ఘర్షణలకు పోకుండా నివారించారు.ఈ విషయంపై శనివారం స్థానిక అశ్వాపురం పోలీస్ స్టేషన్ నందు వ్యక్తిగత దూషణలు,బూతులు తిడుతున్నారని అదేవిధంగా గ్రామానికి చెందిన మహిళలను బూతులు తిట్టారని చంపుతామని బెదిరిస్తున్నారని గొల్లగూడెం గ్రామానికి చెందిన బొల్లినేని గణేష్ ఫిర్యాదు మేరకు అదే ఊరికి చెందిన 13 మందిపై కేసు నమోదు చేశామని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

## నవోదయ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



జిల్లాలో శనివారం జరిగిన సహదయ విద్యాలయం పాలేరు లో 6వ తరగతిలో ప్రవేశం కొరకు జరిగిన ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధి కారి బి. నాగలక్ష్మి ్మ, జిల్లా సాయి పరిశీలకులు ఆర్. సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంట్రన్స్ పరీక్షకు 1852 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 1472 మంది విద్యార్థులు హాజరయ్యారు. 380 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు.




## మణుగూరులో పోలీస్‌ల తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13:**



మణుగూరులో పోలీస్ లు శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మణుగూరు సిఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో పోలీసులు మణుగూరు పట్టణంలోకి వచ్చిపోయే వాహనాలను నిలిపివేస చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా వాహనాల పత్రాలు పరిశీలించి , అనుమానిత వ్యక్తులను విచారించి వివరాలు తెలుసుకుని పంపారు.

## ఇసుక లారీలు వెళ్లేందుకు అవకాశం కల్పించాలి

### మణుగూరు ఎఫ్ డీ వో కు సొసైటీ నిర్వాహకులు వినతి

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 13:**



మణుగూరు రాజుపేట, గుట్ట మల్లారం ప్రాంతంలోని రిజర్వ్ ఫారెస్ట్ నుంచి ఇసుక లారీలు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ అన్నారం, చిన్న రావిగూడెం ఇసుక ర్యాంపు సొసైటీల నిర్వాహకులు శనివారం మణుగూరు ఎఫ్ డీ వో ను కలిసి వినతిపత్రం అందజేశారు. తొలుత అన్నారం, చిన్న రాయి గూడెం సొసైటీ ల సభ్యులు ఎఫ్ డీ వో ఆఫీస్ వద్ద ఇసుక లారీలు వెళ్లేందుకు అవకాశం కల్పించి సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ వో ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 13:**

మణుగూరు (పీహెచ్ సీ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మణుగూరు పట్టణం లోని గాంధీ నగర్ లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో అసంక్రమిత వ్యాధులైనా షుగర్, బీపీ, క్యాన్సర్ స్క్రీనింగ్ చేసి షుగర్, బీపీ లకు మందులు అందజేశారు. అనంతరం ఆహారపు అలవాట్లు మార్పు చేసుకోవాలని,రోజు వ్యాయామం, ప్రాణాయామం చేయడం, వత్తిడిని తగ్గించుకోవడం చేయాలని హెల్త్ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు రాంప్రసాద్, కృష్ణ, నాగమణి, ఆశా వర్కర్ రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**



సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య సూచించారు. శనివారం నాడు స్థానిక జి.యం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏరియాలోని అన్ని గనులు విభాగాల ఆధిపతులతో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి డిసెంబర్ 23 న నిర్వహించే సింగరేణి డే సందర్భంగా అన్ని గనులు డిపార్ట్మెంట్ల లో ఉదయం సింగరేణి పతాక ఆవిష్కరించాలని అలాగే గనులు మరియు కార్యాలయాలను మామిడి తోరణాలతో కొబ్బరి ఆకులు అరటి చెట్లతో, రంగురంగుల విద్యుత్ దీపాలు, రంగు కాగితాలతో అలంకరించాలని సూచించారు. తదుపరి నిర్వహించే ఇల్లందు లోని మొట్టమొదటి గని కొత్తపూసపల్లి గ్రామంలో సింగరేణి పతాక ఆవిష్కరణ చేయాలనీ సాయంకాలం జెకె కాలనీ లోని బ్లాక్ డైమండ్ స్టేడియం నందు నిర్వహించే వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ రకాల ప్రదర్శనశాలలు, డాన్స్, స్టాల్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరై ఉద్యోగులు వారి కుటుంబాలు సంతోషించేలా వినోదా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సింగరేణి డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావలసిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రామస్వామి, కోయగూడెం పి. ఓ. గోవిందా రావు, ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం(సివిల్) రవి కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.ఆర్. భాను ప్రసాద్ రావు, డిజియం (వర్క్ షాప్) నాగరాజు నాయక్, జే.కే. మేనేజర్, పి.పుర్ణచందర్, బి.నాగేశ్వర రావు, పి.మహేశ్వర్ రావు, శివ వీర కుమార్, శ్యాం ప్రసాద్, సుధాకర్, ఇక్బాల్ షరీఫ్, అశోక్, జగదేశ్ ఇతర అధికారులు పాల్గొనారు

## ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు జిల్లాలో మావోయిస్టుల ఉనికి కనుమరుగు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో మావోయిస్టుల ఉనికి కనుమరుగైందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపట్టిన చైతన్యం కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నక్సల్స్ ప్రభావిత రాజకీయ ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో జరుగుతున్నందు వలన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టామని ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి రవాణాపై నిగా పెట్టామని అన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వారిపై చట్టరీత్యా శిక్షలు వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని అన్నారు. గంజాయిని నిర్మూలించేందుకు నార్కోటిక్ డగ్స్ ను వినియోగిస్తున్నామని నార్కోటిక్ డ్రగ్స్ ద్వారా గంజాయి గుర్తింపును భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మొదటిగా నమోదయిందని తెలిపారు. జిల్లాలో నక్సల్ ప్రభావం పూర్తిగా కోల్పోయిందని లొంగిపోయిన నక్సల్స్ పునరవాసం కల్పించినట్లు తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్ క్యాడర్ను బట్టి పునరావాసం ఆర్థిక చేయూతను అందించినట్లు తెలిపారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో వంతెనలు రహదారుల నిర్మాణం చేపట్టేందుకు పంచాయితీ రాజ్ రోడ్లు భవనాల శాఖ పరిధిలో 25 ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించామని వారిపై రౌడీషీట్లు తెలుస్తామని పోలీసులు దొంగలకు నేరస్థులకు ఫ్రెండ్లీ పోలీస్ కాదని శాంతిభద్రతలకు వివాదం కలిగించేవారు. ఎవరైనా ఉపయోగించబోమని స్పష్టం చేశారు. అనంతరం పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇల్లెందు సబ్ డివిజన్ పరిధి పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను బందోబస్తు పై సమీక్షి ంచారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి చంద్ర భాను, సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# తొలి విడత ఎన్నికలపై పార్టీ వ్యక్తిత్వం ,డబ్బు ప్రభావం

**మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ దక్కినా వెలితే**
**సర్పంచ్ ఒక పార్టీ ,ఉపసర్పంచ్ మరో పార్టీ**
**విన్నూత తీర్పునిచ్చిన ఓటర్లు**
**తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు**
**అంతర్మథనంలోఓటమి అభ్యర్థులు..అధికార పార్టీకి ధీటుగా కొన్ని మండలాల్లో బిఆర్ఎస్ స్థానాలు కైవాసం**
**కొంపముంచుతున్న క్రాస్ ఓటింగ్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు జిల్లా రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీశాయి. పార్టీలు బలపర్చిన అభ్యర్థులకే పరిమితమవుతుందన్న అంచనాలను తలకిందులు చేస్తూ, ఈ ఎన్నికల్లో వ్యక్తిగత ఇమేజ్, స్థానిక ప్రభావం, డబ్బు ప్రభావమే కీలకంగా మారాయి. ఓటర్లు ఇచ్చిన తీర్పు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఉండటంతో అభ్యర్థులు, పార్టీ నేతలు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.

### సర్పంచ్ ఒక పార్టీ.. ఉపసర్పంచ్ మరో పార్టీ.

...ఈ ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, అనేక గ్రామాల్లో సర్పంచ్ ఒక పార్టీకి, ఉపసర్పంచ్ మరో పార్టీకి దక్కడం. దీని వెనుక స్పష్టమైన ఓటర్ మైండ్‌సెట్ కనిపిస్తోంది. గ్రామ అభివృద్ధికి ఎవరు పనికొస్తారో వారికే ఓటన్న భావనతో ఓటర్లు వ్యూహాత్మకంగా ఓటింగ్ చేసినట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది పార్టీలకు హెచ్చరికగా మారింది.

### మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి..

.ఉమ్మడి జిల్లాలో తొలి విడత పోలింగ్ ఫలితాల్లో కాంగ్రెస్ 377 స్థానాలు,బీఆర్ఎస్ 186 స్థానాలు,బీజేపీ 9 స్థానాలు,సీపీఐ, సీపీఎం 11 స్థానాలుఇతరులు 30 స్థానాలు,కాంగ్రెస్ రెబల్స్ 17 స్థానాలుకైవసం చేసుకున్నాయి.సంఖ్యాపరంగా కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ, రెబల్స్ గెలుపు, క్రాస్ ఓటింగ్ ప్రభావం ఆ పార్టీకి అంతర్గతంగా ఇబ్బందికరంగా మారింది.

### క్రాస్ ఓటింగ్‌తో పార్టీల లెక్కలు తారుమారు

...ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో క్రాస్ ఓటింగ్ పార్టీ అంచనాలను కొంపముంచింది. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు పడుతుందన్న భావన ఉన్న గ్రామాల్లో కూడా అనూహ్య ఫలితాలు వచ్చాయి. కొన్నిచోట్ల అధికార పార్టీ అభ్యర్థులు ఓడిపోగా, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్‌కు ధీటుగా నిలిచి స్థానాలు కైవసం చేసుకున్నారు.

### డబ్బు ప్రభావం పెరిగిందా?..

గ్రామస్థాయిలో ఈసారి డబ్బు రాజకీయాల ప్రభావం ఎక్కువగా కనిపించిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచారంలో ఖర్చు పెరగడం, ఓటర్లను ఆకర్షించేందుకు వివిధ మార్గాలు అనుసరించడంపై ఓటమి పాలైన అభ్యర్థులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




## కట్టంగూర్ సర్పంచ్ గా గెలిచిన ముక్కాముల శ్యామల శేఖర్

**కట్టంగూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త,**

కట్టంగూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ముక్కాముల శ్యామల శేఖర్ 689 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిం చారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకు ని గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. తన గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. కట్టంగూర్ లోని 14 మంది వార్డు సభ్యులు గెలుపొందారు. వారిలో కాంగ్రెస్ పార్టీ ప్యానెల్ కు 7 వార్డులు రాగా రెబల్ ప్యానెల్ కు ఏడు వార్డులు వచ్చాయి. 1 వవార్డు సభ్యునిగా కళ్లెం నాగేశ్వరరావు, 2వ వార్డు సభ్యుడిగా ఏనుగు సైదులు, 3వ వార్డు సభ్యుడిగా అయితగోని సైదులు గౌడ్, 4వవార్డు సభ్యులుగా ఏకుల సుజాత, 5వ వార్డు సభ్యులు గా శ్రీరామ్ సంధ్య, 6వ వార్డు సభ్యులుగా ముశం లావణ్య,7వ వార్డు సభ్యులుగా బొమ్మగాని మహేష్ గౌడ్, 8వ వార్డు సభ్యులుగా గుండు రాంబాబు గౌడ్, 9వ వార్డు సభ్యులుగా చిక్కుళ్ళ శివాని, 10వ వార్డు సభ్యులుగా ఐతగోని సైదమ్మ, 11వ వార్డు సభ్యులుగా కానుగు శ్రీను , 12వ వార్డు సభ్యులుగా మైనం ఉమా, 13 వ వార్డు సభ్యులుగా యర్కల శశిధర్ గౌడ్, 14వ వార్డు సభ్యులుగా పురకం శ్రీను గెలుపొందారు. కాగా సర్పంచ్ స్థానానికి 4గురు అభ్యర్థి పోటీ పడగా కడమంచి రాధకు 28 ఓట్లు, బుచ్చల నాగమ్మకు 2212 ఓట్లు, ముక్కామల శ్యామలకు 2901, శ్రీపాద పుష్పలతకు 6 ఓట్లు లభించాయి. నాగమ్మ పై శ్యామల 689 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వార్డు సభ్యులలో అత్యధికంగా 188 ఓట్ల మెజార్టీతో ఏకుల సుజాత గెలుపొందగా, అత్యల్పంగా 9 ఓట్ల మెజార్టీతో అయితగోని సైదులు గౌడ్ గెలుపొందారు.

## 25ఏళ్లలో తొలిసారిగా..

## ఉరుమడ్ల సర్పంచ్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

:తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్వగ్రామం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 25ఏళ్ల కాలంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సాగర్ల భానుశ్రీ సర్పంచ్ గా గెలుపొందింది. గ్రామంలో 2979 ఓట్లుండగా 2729 ఓట్లు పోలయ్యాయి. భానుశ్రీకి 1465 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ మద్దతుదారు సుంకరబోయిన నీలమ్మకు 1205 ఓట్లు వచ్చాయి. దీంతో భానుశ్రీ 260 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించింది. భానుశ్రీ అంగన్వాడీ టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ బరిలో నిలిచింది. ఉరుమడ్ల గ్రామంలో మొత్తం పది వార్డులు ఉండగా.. ఏడు వార్డుల్లో కాంగ్రెస్ మద్దతుదారులు, మూడు వార్డుల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందారు.

## ఎన్నికల అధికారులకు సామాగ్రి పంపిణీ

**పెద్దవూర డిసెంబర్ 13**

పెద్దవూర మండల రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శనివారం పెద్దవూర మండల హెడ్ క్వార్టర్ లో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు పోలింగ్ పర్సన్స్ కి డి ఆర్ సి సెంటర్ పెట్టి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయనైనది. పోలింగ్ మెటీరియల్ తనిఖీ అనంతరం భోజనాలు పెట్టించి వాహనాలలో పోలీస్ ఎస్కార్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగింది. 720 మంది పిఒ,ఓపి లు 30 మంది మైక్రో అబ్జర్వర్లు వెబ్ కాస్టింగ్ వారు 28 మంది స్టేజ్ టూ ఆఫీసర్లు తదితరులు ఎన్నికలలో పాలుపంచుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, ఎంపీడీవో,ఉమాదేవి, ఎమ్మార్వోశ్రీదేవి, ఎంఈఓ తరి రాము, ఎంపీవో విజయకుమార్, మాస్టర్ ట్రైనర్లు పాపిరెడ్డి, దేవేందర్, పంకజరెడ్డ్, ఇతర పంచాయతీరాజ్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డ్యూటీ డైలాగుల ధమాకా.. డ్రామా కాదు నిజమైన పల్లె పోరు!

**ఏన్కూరు,డిసెంబర్ 13, ప్రభాత వార్త**

:గ్రామపంచాయతీలో సర్పంచ్.. వార్డు సభ్యుల ఎన్నికల పోరు వేడెక్కింది.నా మినేషన్ ప్రక్రియముగియడంతో..అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేం దుకు గ్రామాలలో గడపగడపకు తిరుగుతున్నారు.అయితే ఈసారి ఎన్నికల ప్రచారానికి భిన్నంగా..ఓ కొత్త పోకడ కనిపిస్తుంది.క్వార్టర్ బాటిల్ ఇచ్చేవాడిని కాదు..లేనోడి ఇంట్లో కరెంట్ మీటర్ పెట్టేవాన్ని ఎన్నుకోండి..అనే నినాదం సో షల్ మీడియాలో మారుమోగుతుంది.లూటీ చేసే నాయకులు ఇక అవసరం లేదని..ఊరి కోసం..డ్యూటీ చేసే సమర్థుడినే ఎన్నుకోవాలని చదువుకున్న యువతరం డిజిటల్ వేదికగా ఓటర్లకు చురకలు అంటిస్తోంది.గతంలో మాది రిగానే గోడ పత్రికలు..మైక్ అనౌన్స్ మెంట్లు కాకుండా..రీల్స్..షార్ట్స్..పాటల తో యువత చేస్తున్న ఈ చైతన్య కార్యక్రమం వెనక దాగి ఉన్న పల్లె ప్రజల ఆ కాంక్ష ఏమిటి? సోషల్ మీడియాలో పేలుతున్న ఆ డైలాగుల తాత్పర్యం ఏమి టి?డిజిటల్ దండెత్తింది : సోషల్ మీడియాలో ఓటర్ల చైతన్య తరంగాలు :సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ఘటం ముగియగానే..పల్లె పోరు కాస్త డిజిటల్ వేదిక పైకి మారింది.ప్రలోభాలకు లొంగకుండా..తమ గ్రామ ప్రథమ పౌరుడిగా సమర్థుడైన నాయకుడని ఎన్నుకోవాలనే లక్ష్యంతో యువత సామాజిక




మా ధ్యమాలను అస్త్రాలుగా మలుచుకున్నారు. పదునైన డైలాగుల పరంపర : ఓటు విలువను..సర్పంచ్ బాధ్యతను తెలియజేసేలా శక్తివంతమైన..మాటల తో కూడిన డైలాగులు..సోషల్ మీడియా లో ట్రెండింగ్ అవుతున్నాయి.ఇవి కేవలం సరదా పోస్టులు కాకుండా..గ్రామాభివృద్ధిపై పల్లె ప్రజల చిరకాల ఆకాం క్షను ప్రతిబింబిస్తున్నాయి..ఊరిని డ్యూటీ చేసేటోడు కాదు..ఊరి కోసం డ్యూ టీ చేసేటోడు సర్పంచ్ కావలె..క్వార్టర్ బాటిల్ ఇచ్చేవాడిని కాదు..లేనోడి ఇం ట్లో కరెంటు మీటర్ పెట్టే వాన్ని ఎన్నుకోండి..ఊర్లో డామినేట్ చేసే వాళ్ల టచ్లో ఉండేవాడు కాదు..ఊరీ జనాలకు టచ్ లో ఉండేవాడే సర్పంచ్ అంటే..ఈ డై లాగులు పాత రాజకీయాలకు..కొత్తతరం ఆశయాలకు మధ్య ఉన్నఅంతర్యా న్ని స్పష్టం చేస్తున్నాయి.చైతన్యపు జానపదాలు..రీల్స్ రచ్చ..కేవలం నినాదాలు మాత్రమే కాదు.ఉత్తమ పాలకులను ఎన్నుకోవాలంటూ కొందరు యువకులు ఏకంగా పాటలు రాసి..పాడుతున్నారు.ఈ ఓటర్ల చై తన్య పాటలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. పాటల ఉదాహరణలు.. రామన్న చందనాలో వెన్నెలాఓటర్లకు వందనాలో వెన్నెలా.ఓట్ల పండుగొ స్తుందే వెన్నెలో వెన్నెలా..జాగ్రత్తగా ఉండాలే.. వెన్నెలో వెన్నెలా..అంటూ కను గుల మల్లేశం రాసి పాడిన పాట..అలాగే వందనమో వందనం నా తెలంగా ణ జను లారా సర్పంచ్ ఎన్నికలు వచ్చినవి జనులారామేలుకో నా పల్లె జను లారా..అంటూ వెంగళి లింగస్వామి గౌడ్ రూపొందించిన పాటలు ఓటర్లను ఆలోచిం పజేసేలా ఉన్నాయి. యువతకు పిలుపు..ఖద్దర్ బట్టల కరెన్సీ రాజకీయాలనొది లేయ్యాలే..యువకులు రాజ్యం ఏలాలే అంటూ ఉత్తేజ భరితమైన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో కూడిన రీల్స్..షార్ట్స్ రూపొందిస్తున్నారు. ఒక్కసారి మోసపోతే..ఐదేళ్లు కష్టాలు అనుభవిం చాల్సి వస్తుందని యువత హెచ్చరిస్తుంది. క్షేత్రస్థాయిలో బుజ్జి గింపుల పర్వం..సోషల్ మీడియాలో యువత చైతన్యం వెల్లీ విరుస్తున్నప్పటికీ..క్షేత్రస్థాయిలో పాత పద్ధతులు పూర్తిగా తొలగిపోలేదు.ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్న గ్రామాలలో బుజ్జగింపుల పరం మొదలైంది.బలమైన అభ్యర్థులు నష్ట పోకుండా ఉండేందుకు..ఇతరులు తప్పుకోవాలని.. నగదు..బేరసారాలు..హా మీలు ఇస్తూ.. బ్రతిమిలాడుతున్న పరిస్థితి కొనసాగుతుంది.

# సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ

**పర్యవేక్షించిన అబ్జర్వర్ సర్వేశ్వర్‌రెడ్డి**

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 13**

ప్రభాతవార్త:సాధారణ స్థానిక ఎన్నికలు రెండో దఫాలో భాగంగా అశ్వారావుపేట మండలంలో నేడు జరగనున్న ఎన్నికలకు సంబంధించిన సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. మండల ఎన్నికల అధికారి అయిన ఎంపిడిఓ అప్పారావు పర్యవేక్షణలో మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలు, 220 వార్డులకు సంబంధించి కేటాయించబడిన పిఓ, ఓపిఓలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల సామగ్రిని అందజేశారు. కాగా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అబ్జర్వర్ సర్వేశ్వరరెడ్డి పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఇక మండలంలో 27 పంచాయతీలు, 234 వార్డులలో ఎన్నికలు జరగాల్సి ఉండగా రెండు పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో 25 గ్రామ పంచాయతీలు, 220 వార్డులలో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం నాలుగు జోన్‌లు 8 రూట్‌లుగా కేటాయించగా 660 మంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. అదే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు చేపట్టారు. కాగా దాదాపు 190 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొననున్నారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సామగ్రితో తమకు కేటాయించబడిన వాహనాలలో కేంద్రాలకు చేరుకున్నారు.

## స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**ఖమ్మం, డిసెంబర్ 13, ప్రభాత వార్త :**

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నేడు (డిసెంబర్ 14న) రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా కూసుమంచిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రా లు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి లోటు పాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నిక లసిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు (డిసెంబర్ 14) ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల (ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు.



గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు యం.వి. మధుసూదన్, శ్రీలత, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి. శ్రీనివాసులు, తహసీల్దార్లు సుధాకర్, రవి కుమార్, యంపిడివోలు రవీందర్, జశ్వంత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**దమ్మపేట రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

మండల పరిధిలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను డిఎస్పి సతీష్ కుమార్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డిలతో కలిసి శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

## స్థానిక సమరానికి సర్వం సిద్ధం

### పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు



**దమ్మపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**


నేడు జరగనున్న స్థానిక సమరానికి సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లను అధికారులుసర్వం సిద్ధంచేయడం జరిగింది. ఎన్నికల అధికారులు, పోలీస్



పర్యవేక్షణ సమక్షంలో మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలకు గాను ఎన్నికలు నేడు అనగా ఆదివారం జరుగుతుండగా శనివారం దమ్మపేటలో ఎన్నికల సిబ్బంది పిఓ, ఓపిఓలకు ఎన్నికల సామగ్రిని రూట్‌ల వారీగా పంపిణీ చేశారు. పంచాయతీలలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో 200ల మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు పోలీస్‌లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటిఅవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని, ఎన్నికలకు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కావున 100 మీటర్‌ల లోపుల గాని, బయట గాని ఎటువంటి టెంట్‌లు వేయడం గాని, కుర్చీలు వేయడం గాని, మీటింగ్‌లు పెట్టడం కాని చేయకూడదని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకుసామగ్రికి తరలినారు.

## వృద్ధులకు రగ్గులు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**



సింగరేణి విశ్రాంత ఉద్యోగి జుజ్జూరపు శ్రీరామమూర్తి శనివారం వృద్ధులు, అనాధలకు రగ్గులు పంపిణీ చేశారు. చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పేరాయగూడెం గ్రామంలో దాదాపు 30 మందికి ఆయన రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు బాగా తగ్గి చలి అధికంగా ఉన్న నేపథ్యంలో తనవంతుగా కొంతమంది పేదవారికి నేరుగా వారి గృహాలకు వెళ్ళి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె రాంబాబు, మోహన్, ఉదరు, హరిబాబు, వెంకన్న బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల తర్వాత పాఠశాలలో కలయిక.

## .డిఏవిలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కారేపల్లి,డిసెంబర్ 13: ప్రభాతవార్త**

సింగరేణి మండల పరిధిలోని మాదారం వీఎస్పి టౌన్షిప్ లో గల డిఏవి పాఠశాలలో 200102 విద్యా సంవత్సరానికి చెందిన టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ,తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి



సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై చేరుకొని ఆత్మీయ ఒకే వేదికపై చేరుకొనిసమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చాలా కాలం తర్వాత కలుసుకున్న స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు,మెమంటోలతో ఘనంగా



సన్మానించారు. పాఠశాలలో ప్రస్తుతం 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చన్నంగల గడ్డ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బోయిన ముత్తయ్య వితరణగా ప్యాడ్లు,పెన్నులు,పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.నరసింహారావు, పూర్వ విద్యార్థులు పి.రమ్య, మధులత,పద్మజ,సునీల్,రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్త పుంతలు తొక్కుతున్న పల్లె పోరు

# వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం

**కారేపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో ఈనెల 17వ తేదీన జరగనున్నగ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. అభ్యర్థులు వినూత్న రీతుల్లో ప్రచారం చేస్తున్నారు. సింగరేణి మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీ లలో ఆరు గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో మిగతా 35 గ్రామపంచాయతీల ఎన్నికలు జరగనున్నాయి. పలు పంచాయతీలలో అధికార పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ జనరల్ కావడంతో సర్పంచ్ ఎన్నిక రసవత్తరంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దత తెలపడంతో సర్పంచ్ ఎన్నికలు కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొంది. ఇకపోతేఈ ఎన్నికల్లోనూ ఖిఉచితంఖి ఎరలు తెరపైకి వస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు కొందరు అభ్యర్థులు ఖిఫ్రీఖి అంటూ గాలం వేస్తున్నారు.



మరికొందరు తమ వాగ్దానాలకు సంబంధించి బాండ్లు సైతం రాసిస్తుండటం విశేషం. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలతోపాటు తమ మీద నమ్మకం లేకపోతేబాండ్ కూడా రాసివ్వడంతో ప్రజలు ఆ శ్చ ర్య పో త ు న్నా ర ు . అ భి వృ ద్ధి కి కట్టుబడతానంటూఖిఅక్రమాలకు పాల్పడితే ఆస్తి జప్తు చేసుకోవచ్చు ని బాండ్ పేపర్ మీ చేతిలో పెడు తున. గ్రామానికి సేవకురాలిగా పని చేస్తానని, ఏ పార్టీకి కొమ్ము కాయకుండా గ్రామాభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని ఆ బాండ్ పేపర్లో పేర్కొన్నారు.100 రోజుల్లో అన్నీ.. లేకుంటే రాజీనామాపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను.. సర్పంచ్గా గెలిచిన తర్వాత వంద రోజుల్లో నెరవేర్చకుంటే పదవికి రాజీనామా చేస్తానంటూ ఓ అభ్యర్థి బాండ్ పేపర్పై సంతకం పెట్టి మరీ ప్రచారం నిర్వహిస్తున్నారు. పేరేపల్లి గ్రామపంచాయతీ మంచిగా పోటీ చేస్తున్న ఒక అభ్యర్థి మన గ్రామంలో నా భార్యని అయినటువంటి సుభద్ర కత్తేర్ గుర్తు నీ భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ యొక్క పేరేపల్లి గ్రామస్తులకు నా యొక్క హామీ ఏమనగా నేను మన గ్రామంలో ఉన్నటువంటి మేజర్ సమస్య కోతుల బెడద ఉందని మన గ్రామస్తులకుసమస్య లేకుండా చేయదలసియున్నాను. ఇట్టి కార్యక్రమానికి ఎంత ఖర్చైనా నేను భరించి మన గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తానని మీకు హామీ ఇస్తున్నాను.. ఇదే నా మొదటి హామీ.. మన గ్రామం నుండి పంటలు మనల్ని కాపాడు కుందాం అని తెలుపుతూ తన ఆధీనంలో ఉన్న 24/ఆ2లో ఉన్నట్టు వంటి 30కుంటల వ్యవసాయ భూమి గ్రామానికి రాసిస్తా అంటూ బ్యాండ్ పేపర్ మీద సంతకం పెట్టి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అయితే అభ్యర్థుల భవిష్యత్తు 17వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎలాంటి తీర్పు ఇస్తారో వేచి చూడాల్సి ఉంటుంది.

# సోదరా మేలుకో.. ఓటు విలువ తెలుసుకో..

## సమర్థవంతమైన నాయకత్వం లేకుండా మంచి సమాజం ఏర్పడలేదు.

**ఏన్కూరు,డిసెంబర్ 13, ప్రభాత వార్త**

:మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఓటర్లను డబ్బు..మద్యం వంటి వాటి కి ప్రలోభాల కు గురి చేస్తూ ఓటర్లను వేల రూపాయలు పెట్టి కొనడం..ఏమిట ని పలువురు యువకులు ప్రశ్నిస్తూ తమలాంటి యువకులు రాజకీయంలో ప్ర వేశించాలంటే లక్షలాది రూపాయలు వచించాల్సి ందే నా అని మండల పరిధి లోని గ్రామాలలో యువతలో డబ్బు.. మద్యం గురించి హాట్ టాపిక్ గా మారిం ది.పలువురు యువకులు తమ మాట రూపంలో వ్యక్తపరుస్తున్న మాటలు.. డబ్బు..మద్యం వల్ల ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటు వేసే సంస్కృతి కోల్పోతున్నారు.నేడు ఓటు ఒక సరుకుగా. .ఎన్నికల వ్యవస్థ ఒక మార్కెట్ గా మారింది.ఓటర్ల ప్రలోభాలకు గురికావడమే దీనికి ప్రధాన కారణమని..ము ఖ్యంగా డబ్బు మద్యంతో పాటు వివిధ రకాల కానుకలతో రాజకీయ నాయ కులు ప్రజల ఓట్లను కొల్లగొడుతున్నారు.ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు.. ప్రజా అవసరాలు తీర్చే సమర్థ ప్రజా ప్రతినిధులు రాజకీయాల లో అరుదుగానే కనిపిస్తున్నారు. భారత రాజ్యాంగం సార్వత్రిక వయోజన ఓ టు హక్కును కల్పించింది.తద్వారా 18 సంవత్సరాల నిండిన ప్రతి భారతీ యుడిని..ప్రజాస్వామ్యంలో భాగం చేసింది. దేశ పౌరుడికి వజ్రాయుధం..ఓ టు హక్కు పౌరుడికి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితిగతులు మార్చే శక్తి ఓ టుకు ఉంది. రాష్ట్ర అభివృద్ధి చెంది..మనము బాగుండాలి అనే తాపత్రయం ఉండడమే ఓటు కాదు..ఓటు వేయ డం కూడా ముఖ్యమే..అందుకే ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి..ఓ టు రాజ్యాంగం కల్పిం చిన హక్కు..ఓటుతో మన భవిష్యత్తును మార్చుకోవ చ్చు..ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు..ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ వెలకట్టలేనిది. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక..ఆర్థిక..స మానత్వాన్ని సాధిం చాలని..రాజ్యాంగం యొక్క లక్ష్యం కూడా అదేనా అని.. రాజకీయ ప్రజాస్వామ్యం సామా న్య లకు అందక పోతే బాధితులు ఈ రా జ్యాంగ




వ్యవస్థను కూల్చి వే స్తా ర ని నవంబర్ 26.. 19 49న భారత రాజ్యాం గాన్ని పార్ల మెం టుకు సమర్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హెచ్చరించారని సూచించారు. ఒక ఓటు కూడా అభ్యర్థుల తల రాతలు మార్చేస్తుంది. ప్రజా స్వామ్య ప్రభుత్వాల నిర్మాణంలో ప్రజలే ప్రభుత్వ నిర్మాతలు.. ప్రజాస్వామ్యా నికి ప్రాణం ఓటు అనేది నిర్వివా దాం శం.ఓటు ప్రజల చేతుల్లోని పశుపతాస్త్ర ము లాంటిది. దేశ భవిష్యత్తును కాపాడాల్సి న యువత ఓటు విలువ తెలు సుకొని.. సమర్థ వంతమైన రాజకీయ నాయకుడిని ఎన్నుకొని గ్రామాలలో మ హాత్మా గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని ని ర్మించుకొని అభివృద్ధి సా ధించాలని పలువురు యువకులు ప్రజలకు సూచిం చారు.అక్షరాలకు ప్రపం చ గతిని..మార్చే శక్తి ఉంది తెలుసా? ఓటు విలువ తెలుసు కో..ఓటు వేయం డి..ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ..ఒకపక్క ఎన్నికల సంఘం చెబు తున్నా గాని మండలంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించడంలో అధి కారులు విఫలమయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు.




## జనసేన అభ్యర్థుల గెలుపుకై ప్రచారం



**కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల్లో జనసేన బలపరి చిన అభ్యర్థుల విజయం కొరకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించినట్లు జనసేన ఇల్లందు నియోజకవర్గ బాధ్యు లు ఆంగోత్ శ్రీను శుక్రవారం తెలిపారు. ఇల్లందు మండలం రాగబోయినగూడెం లో ఈసాల సురేష్ బాబు సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందాలని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.జనసేన నాయకులు ఆంగోతు శ్రీను,మద్ది సాయికుమార్,బ్రహ్మం,హేమంత్,మధు, రమేష్,శాంతి కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.అదే విధంగా ఇల్లందు నియోజకవర్గంలో వార్డు అభ్యర్థులు,బానోత్ శ్రావణి, కొమరారం,పోచారం గ్రామాల్లో ప్రచారం కూడా నిర్వహించిన ట్లు తెలిపారు

## తనదైన శైలిలో ప్రచారం నిర్వహించిన ద్వాలి

**కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అజ్మీర ద్వాలి చిన్న నాయక్ తనదైన రీతిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను ఆకట్టు కున్నారు.సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామంలోని ప్రధాన సమస్యలు, ప్రతి వీధికి సిసి రోడ్డు, డ్రైనేజీ, ఎ ా ర ి శ ు ద ్ధ ం న ు మెరుగుపరుస్తామన్నారు.ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తామని ఈ నేపథ్యంలో ఆదరించి ఆశీర్వదిం చాలని కోరారు.గ్రామ సీమల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. బిజెపి,బి ఆర్ఎస్, టిడిపి, జనసేన పార్టీల మద్దతు తో ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచినట్లు తెలిపారు. తన గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జరపల రామారావు, రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, బి ఆర్ ఎస్ నాయకులు అజ్మీర బన్సీ, టీడీపీ నాయకులు పేరసాని ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అజ్మీర రవి, అజ్మీర చిన్న, అజ్మీర భాస్కర్, గండు సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాస్కర్ ను సత్కరించిన ఎస్సై పి రామారావు




**వైరా టౌన్ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)**

వైరాకు చెందిన ఇంగ్లీషు ఉపాధ్యాయుడు మొండ్రు భాస్కర్ ఈనెల 6, 7 తేదీల్లో ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన తెలంగాణ గ్రామీణ విద్యార్థుల్లో ప్రజాస్వామిక విలువలు పెంపొందించడం అనే అంశంలో అంతర్జాతీయ స్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్నందుకు. వైరా ఎస్సై పుష్పాల రామారావు తన సిబ్బందితో కలిసి అభినందించారు.మన ప్రాంతం నుండి అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ఈ ప్రాంత ప్రతిష్టను ఢిల్లీ స్థాయి వరకు తీసుకుపోవడం పట్ల ఆయన అభినందించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న నరుకుల్ల రాజేశ్వరి

**■కిష్టారాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా**

సత్తుపల్లి డిసెంబరు 13 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు నెంబర్ల ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో రంగంలో నిలబడ్డ బిఆర్ఎస్ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు (కత్తెర గుర్తు) ప్రత్యర్థుల కన్నా ప్రచారంలో ముందంజలోదూసుకుపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో పంచాయతీలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న తీరును ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసిఅత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రజలు మెచ్చే విధంగా పాలన అందిస్తున్న ఇందిరమ్మ పాలనలో అర్హులైన నిరు పేదలకు ఇంద్రమ్మ ఇల్లు, వృద్ధులకు పెన్షన్లు, రేషన్ కార్డులు, కళ్యాణ్ లక్ష్మి ౹, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు తదితర ఎన్నో పథకాలు ప్రజలకు అందిస్తున్నామని వివరిస్తూ రాజేశ్వరి అప్పారావు ఓట్లు అడుగుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామ కాంగ్రెస్ ప్రముఖుల సహాయ సహకారాలతోపంచాయతీలోని ప్రజలకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ద్వారా అందే ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేస్తూ పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా శనివారం ఎస్సీ కాలనీ, హై స్కూల్ వీధి, గ్రామ ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు హామీ ఇస్తూ నరుకుల్ల రాజేశ్వరిఓట్లుఅడుగుతున్నారు. ప్రచారంలో మాజీ సొసైటీ అధ్యక్షులు రావి నాగేశ్వరావు పంచాయతీ మాజీ సర్పంచ్లు ములకలపాటి విష్ణువర్ధన్ రావు, కొలిపినేని ధనుంజయ్, మారోజు నాగేశ్వరావు, మాచినేని సత్యనారాయణ, నరుకుల్ల రవి, చిలుకూరు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధుబాబు మేనిఫెస్టోకు ఫిదా అవుతున్న ఓటర్లు

**■ ర్యాలీలతో ఓరెత్తుతున్న గంగారం**

సత్తుపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:



జన్మనిచ్చిన పురిటి గడ్డ రుణం తీర్చుకోవడానికి తను సంపాదించిన దాంట్లో కొంత మేరకు గ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాలకు ఖర్చు పెడుతూ గ్రామంలో ఓ ప్రత్యేక స్థానం సంపాదించిన గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేతదాసరిమధుమోహన్ రెడ్డి (మధుబాబు)మరో అడుగు ముందుకేసి గ్రామం కోసం మేనిఫెస్టోను విడుదల చేయటంతోగతంలో కనివిని ఎరగని రీతిలో ప్రకటించటంతో ఓటర్లు ఫిదా అవుతున్నారు. పంచాయతీ స్థాయి ఎన్నికలకు కొట్లాది రూపాయల విలువైన పనులు చేస్తామని వాగ్దానం చేయటం, గతంలో ఎప్పుడు ఇలాంటి వాగ్దానాలు ఎవరో చేసిన దాఖలాలు లేవు. పైగా గెలిచిన తొలి రోజు ప్రమాణ స్వీకారం రోజున జిల్లాలోని కాదు రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం చేపడతామని ఈ భవనంలో అన్ని శాఖలకు చెందినవారు విధులు నిర్వహించే విధంగా నిర్మించ తలపెట్టడం రాష్ట్రంలోనే మోడల్ పంచాయతీ బిల్డింగ్ కానుంది. అలాగే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటం, అలాగే నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయటం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయటం, గంగారం గ్రామపంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్థదిద్దడం లాంటి ఎన్నో ఈ మ్యానిఫెస్టోకి ఓటర్లు ,ప్రజలు ఫిదా అవటం విశేషం.గ్రామపంచాయతీ సర్పంచ్ ,వార్డ్ నెంబర్ ల ఎన్నికలు ఈనెల 17వ తేదీన జరుగుతుండటంతో కేవలం మూడు రోజులు సమయం మాత్రమే ఉండటంతో గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత, మండల యువ కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కాకర్ల రేవతి విజయం కోసం వ్యూహాత్మకంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్ లు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి (కత్తెర గుర్తు) పోటీ చేస్తుండగా ఆమె గెలిపే ప్రధాన ధ్యేయంగా తీసుకొని దాసరిమధుమోహన్ రెడ్డి తన బృందంతోప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. గంగారం గ్రామంలో శనివారం కాంగ్రెస్ బలపరిచినసర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి, వార్డు సభ్యులు విజయాన్ని కోరుతూ పలు వీధులలో దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కత్తెర గుర్తుపై ఓట్లు వేసి రేవతిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కోటమర్తి రమేష్, కరాటే రమేష్, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి జవహర్లాల్, ఎస్కే సుభాని, మొగిలిచర్ల భాస్కరరావు, కోటా శీను, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమం

**బూర్గంపహాడ్, డిసెంబర్14, ప్రభాత వార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర లో శనివారం అన్నదాత మహోత్సవ వారోత్సవాలు ఎస్బిఐ బూర్గం పహాడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని పలువురు రైతులను సన్మానించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ కే ప్రద్యుమ్న మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక రైతే అని దేశాన్ని పోషించే చేతులకు అభివందనాలు తెలియజేస్తూ జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు, రైతులను ఉత్పత్తి దారుల నుండి ప్రాసెసర్లుగా మార్చడం రైతుల ఆకాంక్షను నెరవేర్చడానికిఎస్బిఐ బూర్గంపహాడ్ బ్రాంచ్ కి సంబంధించిన పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. అలాగే రైతులు ఎప్పుడు వేసే పంటలు కాకుండా అధిక లాభాలు వచ్చే చేపల పెంపకం, పామాయిల్ సాగు వంటి పంటలపై అడగులు వేయాలని వాటికి మా పూర్తి సహకారం ఉంటుందని




తెలియజేశారు. అలాగే పంట రుణాలను సకాలంలో చెల్లించి సరైన టైంలో రెన్యువల్ చేసుకుని వాటి ద్వారా వచ్చే లాభాలు పొందాలని తెలి యజేశారు. అనంతరం గ్రామ రైతు గాదె నర్సిరెడ్డి రైతు లను ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను ప్రస్తుతం చేపల పెంపకం మొదలు పెట్టానని అలాగే మీరు కూడా బ్యాంకు వారిని సంప్రదించి అటువైపుగా అడుగులు వేయాలని బూర్గంపహాడ్ శాఖ అన్ని విధాలుగా మనకు సహాయ సహకారాలు అందిస్తారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ డి కిషన్ రావు, ఎఫ్ ఓ ఎస్ బి ప్రవీణ్ కుమార్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా నవోదయ ఎంట్రన్స్

సత్తుపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:



నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా జరిగింది. పై రెండు సెంటర్లలోనూ కలిపి 474 విద్యార్థులను కేటాయించగా 418 మంది విద్యార్థులు హాజరయ్యారు .బాలురు ప్రభుత్వ పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్ గా పాఠశాలప్రధానోపాధ్యాయుడు షేక్ సొందు , బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా టి ప్రసాద్ వ్యవహరించారు. పై రెండు పాఠశాల లనుమండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు పరిశీలకులుగా వ్యవహరించారు.

## కిష్టాపురంలో జోరుగా సాగుతున్న

# జోగారావు ప్రచారం

**■గెలిపించండి పంచాయతీని అభివృద్ధి చేస్తా**

సత్తుపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల ,వార్డ్ నెంబర్లు పోలింగ్ తేదీ కేవలం నాలుగు రోజులు ఉండటంతో రంగంలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారాల్ని ముమ్మరం చేశారు. సత్తుపల్లి మండలం కృష్ణాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కి కాంగ్రెస్ బలపరిచిన పొన్నగంటి జోగారావు బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. పంచాయతీలోని లంబాడి తండా, కిష్టాపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరిస్తూ బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు జోగారావు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం రెండేళ్ల కాలంలో పంచాయతీలో సిసి రోడ్లు, అర్హులైన నిరుపేదలైన కుటుంబాల వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు, అర్హులైన పేదలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయించి ప్రతి నెల వారికి సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నామని, తనను సర్పంచ్ గా మెజార్టీ ఓట్లతో గెలిపించాలని తద్వారా గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని పొన్నగంటి జోగారావు ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల ఆశీస్సులతో గ్రామపంచాయతీలోని ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అన్ని నిరుపేదలైన కుటుంబాల వారికి అందిస్తానని ఓటర్లకు జోగారావు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ప్రచారంలో ఆయన వెంట సిహెచ్ సీతయ్య, పి శ్రీనివాసరావు, సిహెచ్ రవి , హెచ్ కోటేశ్వరావు, డి రాము, పి అశోక్, ఎం రామారావు, పి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పగలు ప్రచారం రాత్రులు ప్రలోభాలు

# రసవత్తరంగా సాగుతున్న పంపిణీల పర్వం

## గెలుపే అభ్యర్థుల లక్ష్యం

**నేలకొండపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపు వేటలో అభ్యర్థులు అన్ని అస్త్రశస్త్రాలు ప్రయోగిస్తున్నారు. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోవడం లేదు. పొద్దంతా ప్రచారం సాగించి పొద్దుగుంకితే చాలు మందు, విందులతో ముంచేస్తున్నారు. పోలీసులు ఎంతా నిఘా పెట్టినప్పటికీ అధికారులు నిబంధనల కొరడా ఝులిపిస్తున్నప్పటికీ డబ్బుల పంపిణీ, మద్యం సీసాల గలగలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. గెలవాలంటే ఇదే ప్రధానమని బాహాటంగానే చెబుతున్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం పర్వం ముగియడంతో ప్రలోభాలకు అభ్యర్థులు తెరలేపారు. పోలింగ్ ఒక్క రోజే మిగిలి ఉన్న నేపథ్యంలో పూర్తిగా దీనిపైనే దృష్టి సారించారు. ఎన్నికల ఆరంభం నుంచే ప్రచారంలో జనాలను తమ చుట్టూ తిప్పుకొనేందుకు అభ్యర్థులు రోజువారీగా వారికి డబ్బులు చెల్లిస్తున్నారు. అభ్యర్థుల ప్రచారంలో తిరిగే వారికి ఒక్కొక్కరికి ఒక్క పూటైతే రూ.100లు, రెండు పూటలు అయితే రూ.200లు, మరి కొందరు అభ్యర్థులు ఉదయం ఎన్నికల ప్రచారం కొరకు మాత్రం రూ.100లు, అదనంగా టిఫిన్ ఏర్పాట్లు చేశారు. ఇంకొందరు మద్యం సీసాలు అదనం. ఇక తాజాగా రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లి నగదు సమర్పణలు షురూ చేశారు. గ్రామాల్లో ప్రలోభాల పంపిణీ పర్వం రసవత్తరంగా సాగుతోంది. పగలంతా సాధారణంగా ప్రచారంలో కనిపించే నాయకులు రాత్రి అయ్యే సరికి అడ్డాలు ఏర్పాటు చేసుకొని గ్రూపులుగా ఏర్పడి డబ్బుల పంపిణీ చేస్తున్నారు. అలాగే, ఎన్నికల్లో గెలుపొందేందుకు కొందరు అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తుల వస్తువులను ఓట్ల కోసం ఓటర్లకు గిఫ్టుగా అందజేస్తున్నారు. గ్రామ స్థాయి లో పోటీ చేసే సర్పంచులు ఊరంతా ప్రచారం చేస్తుంటే, వార్డు స్థాయిలో పోటీలో నిలిచిన అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా గిఫ్టులు మోత మోగిస్తున్నారు. పోలీసులు ఎంత నిఘా పెట్టిన కొందరు దొడ్డి దారులలో ఇప్పటికే పెద్ద ఎత్తున గ్రామాలకు మద్యం తరలించేశారు. మద్యం ప్రియులను ఖుషీ చేసి ఎన్నికల రోజు వరకు ఓటును కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మరి కొంత మంది ముందుగానే వైన్ షాపుల నిర్వాహకులతో మాట్లాడుకొని చిట్టీల రూపంలో నేరుగా ఓటర్లను రహస్య ప్రాంతంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెల్టర్ లకు పంపిస్తున్నారు. అధికారులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినా ఇప్పటిదాకా ఎక్కడా పెద్ద ఎత్తున మద్యం పట్టు కున్న దాఖలాలు, డబ్బులు దొరికిన దాఖలాలు గానీ లేవు. అభ్యర్థుల ఆట ముందు పోలీసుల మద్యం, డబ్బుల వేట చిన్నబోతోంది. రెండవ విడత ఎన్నికలకు ఒక్కరోజే మిగిలి ఉండడంతో చీకటి పంపకాల మీదే అభ్యర్థులు పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. పోలీసులు దీన్ని ఎలా ఎదుర్కొంటారో వేచి చూడాలి మరి.




## పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ



**నేలకొండపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

రెండవ విడతగా నేలకొండపల్లి మండలంలో ఈనెల 14వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. 29 గ్రామ పంచాయతీలలో జరిగే ఎన్నికల కోసం ఎన్నికల సామాగ్రిని శనివారం కొత్త కొత్తూరు లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు అధికారులు తరలించారు. మండలం మొత్తం 28 బస్సులలో మెటీరియల్, సిబ్బందిని తరలించారు, 33 మంది రిటర్నింగ్ అధికారులు, 641 మంది ప్రెసిండింగ్ ఆఫీసర్స్, 8 మంది మైక్రో అబ్జర్వర్స్, 200 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల కేంద్రాలకు చేరుకున్నారు. మెటీరియల్ పంపిణీ వద్ద ఏర్పాట్లు అసంపూర్తిగా ఉన్నాయని ఉద్యోగులు, సిబ్బంది ఆరోపించారు. కొత్తకొత్తూరు లోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎన్నికల ఏర్పాట్లు ను జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి. శ్రీజ సందర్శించి పరిశీలించారు. ఎన్నికల అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపీడీఓ యం. యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఆర్లెలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం..

**... కోదాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయనైనదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కోదాడ, మండలానికి సంబంధించి స్థానిక సీసీ రెడ్డి కాన్వెంట్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ మండలంలో 16 గ్రామ పంచాయతీలకు గాను 2 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినవని, మిగతా 14 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఇందు కొరకు 138 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయన్నారు. పి ఓలు, ఏపీవోలు పోలింగ్ సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని , బ్యాలెట్ పేపర్లు క్రమ పద్ధతిలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలన్నారు. సిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగినదని వారికి కేటాయించిన గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్లకు జోనల్ ఆఫీసర్ తో వెళ్లి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని అక్కడ రాత్రి బస చేయాలని, సాయంత్రం సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోగానే ఆ పోలింగ్ స్టేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆదివారం





ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించాలని, .పోలింగ్ కేంద్రాల పరిధిలో శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండా చూసుకోవాలని, ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మండల టీంకు లేదా జిల్లా టీమ్ కు సమాచారం అందిస్తే అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. పోలింగ్ తదుపరి మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టాలని, మధ్యాహ్నం 1 గంట తరువాత ఇంకా ఓటర్లు లైన్ లో ఉంటె వారికి టోకెన్ లు కేటాయించి ఓటు వేయించాలని, ఓట్ల లెక్కింపు సందర్భంగా పెద్ద గ్రామపంచాయతీ లలో ఓటర్లు ఎక్కువ ఉంటే లెక్కింపుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం దూరంగా ఉన్నట్లయితే స్టేజ్ ॥ ఆర్ ఓ లు పోలీస్ ఎస్కార్ట్ తో బ్యాలెట్ బాక్సులు తరలించాలని, కౌంటింగ్ జరుగునప్పుడుపోలింగ్ ఏజెంట్లకు, కౌంటింగ్ టేబుల్ కు మధ్య దూరం పాటించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓట్ల లెక్కింపు పూర్తయిన పిదప స్టేజ్॥ రిటర్నింగ్ ఆఫీసర్లు ఫలితాలు వెల్లడించే ముందు జిల్లా ఎన్నికల అధికారి, జనరల్ అబ్జర్వర్ అనుమతి తీసుకొని తుది ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. ఇట్టి అనుమతి కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ఎలక్షన్ సెల్ విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి ఎలక్షన్ సెల్ లో ఉదయం పోలింగ్ ప్రారంభం నుండి అధికారులు అందుబాటులో ఉంటారని ఎలక్షన్ సెల్ కు ఫోన్ కాల్ ద్వారా , వాట్సాప్ మెసేజ్ ద్వారా అనుమతి తీసుకొని ఫలితాలు ప్రకటించాలన్నారు. ఎలక్షన్ ప్రక్రియ పూర్తయిన పిదప బ్యాలెట్ పోల్ ఓట్లు, వాడని కవర్లు, మెటీరియల్ ఏమైనా ఉన్నట్లయితే జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలని, ఎన్నికల సిబ్బంది బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించి రెండవ విడత పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లు సతీష్, శ్రీనివాస్ ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవో ఇషాక్ హుస్సేన్, తహసీల్దార్ వాజిద్ అలీ పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది కి మాతృ వియోగం





**మునగాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది యలక సుధాకర్ రెడ్డి మాతృమూర్తి శకుంతల(80) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ తమ ప్రగాఢసంతాప,సానుభూతిని తెలిపారు .బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శకుంతల మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ శకుంతల వెంకటరెడ్డి రేపాల గ్రామంలో ప్రజలకు ఎంతో సేవ చేశారని, ఆమె భర్త జుతివీ గా సేవలు అందించారని వారి సేవలను కొనియాడారు ,వారి ఇద్దరు కుమారులను లాయర్ గా,టీచర్ గా ప్రయోజకులను చేశారన్నారు. సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి మాతృవియోగం జరగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ న్యాయవా దులు పాలేటి నాగేశ్వరరావు, పగడాల రామచంద్రారెడ్డి, టి.హను మంతరావు, ఈదు లకృష్ణయ్య,కాకర్ల వెంకటేశ్వరరావు, నాళం.రాజన్న, బెల్లంకొండ గోవర్ధన్, హుస్సేన్, నవీన్,జక్కుల వీరయ్య,తాటి మురళి,బి.అవినాష్,ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు సామాగ్రి పంపిణీ

**మునగాల, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

మండలంలో నిర్వహిస్తున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సామాగ్రి శనివారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు పరిశీలించారు. దీన్ దయాల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 202 పోలింగ్ కేంద్రాల్లో



ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 36934 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.21 గ్రామ పంచాయతీలకు 57 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ బరిలో ఉన్నట్లు తెలిపారు. ఓటర్లు ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించు కోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

# స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రెండవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**

**ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

**కామేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**కామేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ,న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం రెండవ విడత గ్రామ పంచాయ తీల ఎన్నికల సందర్భంగా కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచ నలు చేస్తూ, నిబంధనల మేర కు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందర గోళానికి తావులేకుండా సిబ్బం దికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీ లించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండా లని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నిక లసిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల ( కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నా రు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైన దని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల కు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీ రు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహా యక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం.వి.మధుసూదన్, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బి.శ్రీనివాసులు, తహసీల్దార్ సిహెచ్ సుధాకర్, యంపిడివో జి.రవీందర్, ఎస్ఐ పి.శ్రీకాంత్, ఎంఈఓ జి.వెంకట్, డాక్టర్ నెల్లూరి చందన, మండల పరిషత్ పర్యవేక్షకు లు తన్నీరు నరేందర్, మైలవరపు సాంబ శివరావు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



**కొత్తగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే పీ.ఓలు, ఓ.పీ.ఓలతో కూడిన పోలింగ్ బృందాలన్నీ హాజరయ్యారా లేదా అన్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది ప్రతి అధికారి జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఆర్.ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత పై అధికారులను సంప్రదించి పరిష్కారం పొందాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, శాంతి యుతంగా సాగేందుకు ప్రతి సిబ్బంది బాధ్య తాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.




# రెండో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**అడిషనల్ డీసీపీ అడ్మిన్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది విధివిధానాలపై నేలకొండపల్లిలోని ఫంక్షన్ హాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు సిఐలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**




జిల్లాలో రెండవ విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 766 పోలింగ్ స్థానాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1392 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు878, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు179, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు285, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు50 లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.